www.prajadeevena.com

ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 347 | ఆదివారం | 18 అక్టోబర్ 2026 | పేజీలు : 04 వెల ₹5



మీరు ఇతరుల మాటలకు ప్రభా వితమవుతుంటారు. ఎవరైనా ఏ దైనా అన్నప్పుడు, మీరు కోపా నికి లోనై, మీపై మీకున్న నియం త్రణను కోల్పోతారు. ఆ మాట లు మిమ్మల్ని అంతగా ఎందుకు ప్రభావితం చేస్తాయి? అలాగే, ఎవరైనా మిమ్మల్ని ఎంతగా ప్రే మిస్తున్నారో చెప్పినప్పుడు, మీ రు ఆ మాటలకు పరవశించి పో తుంటారు! వారి మాటల ప్ర భావంతో మీరు కొట్టుకు పో తుంటారు.ఇక్కడే అసలు రహ స్యం ఉంది: వీటి నుండి మిమ్మ ల్ని మీరు విముక్తం చేసుకోండి.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ

# దుర్గామాత మండపంలో దుర్ఘటన

40 మందికి పైగా గాయాలు

క్షతగాత్రులకు సీఎం సువేందు అధికారి పరామర్శ

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరా

ప్రధాని మోడీ దిగ్భ్రాంతి..

మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం

అమిత్ షా రేపటి బెంగాల్ పర్యటన వాయిదా

## దుర్గా మండపం వద్ద దుర్ఘటన.. 17 మంది మృతి





పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్కతాలోని ఉత్తర ప్రాంతంలో శనివారం రాత్రి ఘోర విషా దం చోటుచేసుకుంది. చోర్ బగాన్ సార్వజనిన్ దుర్గా పూజా మండపం వద్ద తొక్కిసలాట జరగడంతో 17 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. గాయపడిన వారిలో దాదాపు 40 మందిని ఎంసీహెచ్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుల్లో మహిళలు, ఒక చిన్నారి కూడా ఉన్నట్టు తెలుస్తోంది.



## దాండియా వేడుకల్లో విషాదం

నాదరుల్లోని ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో ప్రమాదం

కూలిపోయిన లైటింగ్ క్రేన్

నిప్పు రవ్వలు పడి ఒక్కసారిగా ఎగసిన మంటలు

ఒకరి మృతి.. 25 మందికి పైగా గాయాలు

ఐదుగురి పరిస్థితి విషమం

వివరాలు 2 లో..

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదరుల్ లోని ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘోర ప్రయాదం చోటుచేసుకున్నది. సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన దాం డియా ఈవెంట్లో అకస్మాత్తుగా చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో విద్యార్థిని సోని(వనపర్తి) మృతిచెందినట్లుగా సమాచారం.




# భారతీయ సినిమాకు భాగ్యనగరం కేంద్రంకావాలి

## సన్మార్గ సమాజం కోసం షార్ట్ ఫిలింలు అవసరం

నీటి సమస్యపై అవగాహన కల్పించండి

ప్రజా చైతన్యానికి యువ దర్శకులు కదలాలి

భారతీయ సినిమాకు హైదరాబాద్ ను ప్రధాన కూడలిగా తీర్చిదిద్దుతాం

బతుకమ్మ సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీక

యువ సినీ ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం

బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్ ఛాలెంజ్ అవార్డ్స్-2026లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సృజనాత్మకతతో సమాజాన్ని ఆలోచింపజేసే లఘు చిత్రాలను రూపొందించాలని యువ ఫిలిం మేకర్లకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క పిలుపునిచ్చారు. వాతావరణ మార్పులు, పెరుగు తున్న ఉష్ణోగ్రతలు, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి సంక్షోభం తదితర సామాజిక సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలని సూచించారు. యువ దర్శకులు మంచి కథలతో ముందుకు వచ్చి, వినోదంతో పాటు సమాజానికి మేలు చేసే చిత్రాలను రూపొందించాలని పిలుపునిచ్చారు. హైదరా బాద్ ను కేవలం తెలుగు చిత్ర పరిశ్రమకే పరిమితం చేయ కుండా, భారతీయ సినిమాకు ప్రధాన కూడలిగా తీర్చిది ద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. తెలంగాణ యువ రలోని సినీ ప్రతిభను ప్రోత్సహిస్తూ, జాతీయ స్థాయిలో హైద రాబాద్ ను ప్రముఖ సినీ గమ్యస్థానంగా అభివృద్ధి

మిగతా 2 లో

# అంతర్జాలం నిషేధం అసమంజసం



పిల్లలకు ఇంటర్నెట్.. ప్రాథమిక హక్కు

నిషేధం కంటే వినియోగంపై పరిమితి ఉండాలి

ఒకవైపు హక్కులను కాపాడాలి.. మరోవైపు రక్షణ చర్యలు ఉండాలి

ఆన్లైన్లో చిన్నారులపై వేధింపులను అరికట్టాలి

యూఆర్ఎల్స్‌తో డేటాబేస్ అభివృద్ధి చేయండి



# సద్దుల బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ పండుగ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక: సీఎం రేవంత్ రెడ్డి

బతుకమ్మ, సామాజిక న్యాయం. సమానత్వానికి ప్రతీక: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## ఆడబిడ్డల సంక్షేమంతోనే బతుకమ్మ స్ఫూర్తికి సార్థకత: కేసీఆర్



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబురాలకు హైదరాబాద్ ముస్తాబైంది. రాష్ట్ర రాజధాని నడిబొడ్డున ఉన్న ట్యాంక్బండ్ వేదికగా ఆదివారం పూల పండుగను అంబ రాన్నంటేలా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పచ్చకాంగ్రెస్ దారుణాలను స్వచ్ఛ కాంగ్రెస్ అడ్డుకోవాలి

పోలవరం-కావేరి ఒప్పుకోం

తెలంగాణ జలవనరులకు నష్టం వాటిల్లితే ప్రజా ఉద్యమాలు తప్పవు

తెలంగాణ నీటిని తరలించేందుకు కుట్ర ...

చంద్రబాబు ప్లాన్కు రేవంత్ సహకారం

అధికారం శాశ్వతం కాదు...

తెలంగాణ ప్రయోజనాలు ముఖ్యం

బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీష్



# భారతీయ సినిమాకు భాగ్యనగరం కేంద్రంకావాలి

మొదటి పేజీ తరువాయి

చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. హైదరాబాద్లోని శిల్పకళా వేదికలో జరిగిన బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్ ఛాలెంజ్ అవార్డ్స్-2026 కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన భట్టి విక్రమార్క జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మకు ప్రతిరూపమన్నారు. వివిధరంగులు, సువాసనలతో కూడిన పూలు ఒకచోట చేరినట్లుగా సమాజంలోని భిన్న వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చే వేడుక బతుకమ్మ అని, అందుకే ఈ పండుగ సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణకు చెందిన పలువురు దర్శకులు, హీరోలు, నిర్మాతలు చిత్ర పరిశ్రమలో తమ ప్రతిభను చాటుకుంటున్నారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న సినీ రంగ ప్రముఖులను హైదరాబాద్కు ఆహ్వానించడం, ఇక్కడ సినిమా రంగ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, అనుకూల వాతావరణాన్ని కల్పించడం ద్వారా నగరాన్ని భారతీయ సినిమా రంగంలో కీలక కేంద్రంగా నిలబెట్టేం దుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. మూడు నిమిషాల్లో కథ చెప్పడమూ గొప్ప సృజనాత్మకతే యువ దర్శకుల్లోని ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్ ఛాలెంజ్ అన్నారు. మూడు గంటల సినిమాలో చెప్పగలిగే కథను నిర్వహించడం అభినందనీయమని ఉప ముఖ్యమంత్రి కేవలం రెండు, మూడు నిమిషాల నిడివి ఉన్న షార్ట్ఫిల్మ్లో చెప్పడం ఎంతో



సృజనాత్మకతతో కూడుకున్న విషయమని పేర్కొన్నారు. ఈ పోటీలో అవార్డులు అందుకోని వారి చిత్రా ల్లోనూ మంచి ప్రతిభకనిపించిందని పేర్కొంటూ, అవార్డు రాకపోయినంత మాత్రాన నిరుత్సాహపడవద్దని సూచించారు. యువ దర్శకులను ప్రోత్సహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో షార్ట్ ఫిల్మ్ లు, పాటలు, జానపద గీతాలు, ఇన్ఫ్లుయెన్సర్లు, వ్యాసా లు తదితర విభాగాల్లో మొత్తం 29 అవార్డులతో యువ ప్రతిభవినోదానికి మాత్రమే పరిమితం కాకుండా సమాజానికి ను గుర్తించి ప్రోత్సహించడం సంతోషకరమన్నారు. సినిమా ఉపయోగపడే సందేశాలను అందించే సాధనంగా మారాలని భట్టి విక్రమార్క అన్నారు. ముఖ్యంగా ఎల్నినో ప్రభావాలు, వంటివాటిపై ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని ఉష్ణోగ్రతల పెరుగుదల. వర్షపాతంలో మార్పులు చెప్పారు. నీటిని వృథా చేయకుండా ఎలా కాపాడుకోవాలి. వర్షపు నీటిని ఎలా ఒడిసిపట్టాలి. ప్రకృతిని ఎలా పరిరక్షించాలి. వంటి అంశాలను కథాంశాలుగా తీసుకొని షార్ట్ ఫిల్మ్ లు రూపొందించాలని యువ దర్శకులకు విజ్ఞప్తి చేశారు.

# సద్దులబతుకమ్మ సంబరాలు

**ట్యాంక్బండ్పై పూల జాతర**

**బతుకమ్మ పండుగ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక: సీఎం రేవంత్ రెడ్డి**

**బతుకమ్మ, సామాజిక న్యాయం. సమానత్వానికి ప్రతీక: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**ఆడబిడ్డల సంక్షేమంతోనే బతుకమ్మ స్ఫూర్తికి సార్థకత: కేసీఆర్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబురాలకు హైదరాబాద్ ముస్తాబైంది. రాష్ట్ర రాజధాని నడిబొడ్డున ఉన్న ట్యాంక్బండ్ వేదికగా ఆదివారం పూల పండుగను అంబ రాన్నంటేలా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ పాటలు, జానపద కళారూపాలు, మహిళల కోలాహలంతో హుస్సేన్సాగర్ పరిసరాలు పండుగ శోభను సంతరించుకోనున్నాయి. సాంస్కృతిక శాఖ అధ్వ ర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న వేడుకలకు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, మంత్రులు జూపల్లి కృష్ణారావు సీతక్కతో పాటు ప్రముఖ సినీ నటుడు విజయ్ దేవరకొండ హాజరుకానున్నారు. వేలాది మంది మహిళలు, కళాకారులు, నగర వాసులు పాల్గొనేలా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేందుకు ప్ర భుత్వం సన్నాహాలు చేస్తోంది. సంప్రదాయ కళారూపాలు, తెలంగాణ జానపద గీతాలు, మహిళల సామూహిక బతుకమ్మ ఆటలతో వేడుకలను కనులపండువగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. భారీగా ప్రజలు తరలివచ్చే నేపథ్యంలో భద్రత. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవ లకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వేడుకలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

**ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక: సీఎం రేవంత్**

తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాల వైభవాన్ని ప్రపంచా నికి చాటి చెప్పే బతు కమ్మ పండుగ ప్రకృతికి, పూలకు, ఆడబి డ్డల ఆరాధనకు నిలువెత్తు నిదర్శనమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ఎద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి అడబిడ్డలకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని, తీరొక్క పూలను పూజించే గొప్ప సంస్కృతికి తెలంగాణ నెలవని సీఎం పేర్కొన్నారు. ఈపూల పండుగ ప్రతి ఇంటా ఆనందాల పూలవాన కురిపించాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, సుఖశాం తులు వెల్లివిరియాలని కోరుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు.

**ఆడబిడ్డల సంక్షేమానికి స్ఫూరి: కేసీఆర్**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే



బతుకమ్మ పండుగ స్ఫూర్తి ఆడబిడ్డల సంక్షేమంలోనే ఇమిడి ఉందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్రావు అన్నారు. మహిళలకు ఎలాంటి కష్టం కలగకుండా చూస్తూ, వారి సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేసినప్పుడే బతుకమ్మ పండుగ స్ఫూర్తిని కొనసాగించిన వారమవుతామని స్పష్టం చేశారు. సద్దుల బతుకమ్మ ముగింపు వేడుకల సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. 'మల్లారావమ్మా బతుకమ్మా.. మా బతుకులు బాగు చేయవమ్మా' అని వేడుకుంటూ, బతుకమ్మకు వీడ్కోలు పలికే ఆడబిడ్డలు తెలంగాణ గొప్ప సాంస్కృతిక వార సత్వాన్ని చాటి చెబుతారని అన్నారు.

# ప్రయాణికుల ప్రయాసలు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఈ నెల 20న దసరా పండుగ నేపథ్యంలో హైదరాబాద్ నగరం నుంచి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో బస్టాండ్లు కిక్కిరిసిపోతున్నాయి. పండుగను కుటుంబ సభ్యులతో జరుపుకునేందుకు పల్లెబాట పట్టిన ప్రజలతో జూబ్లీ బస్ స్టేషన్ (జేబీఎస్), మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) రద్దీగా మారాయి. టికెట్ కౌంటర్లు, ప్లాట్ఫామ్లు, వెయిటింగ్ హాళ్లలో ప్రయాణికుల సందడి నెలకొంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) 7 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నప్పటికీ, కొన్ని మార్గాల్లో టికెట్ల కొరత, బస్సుల కోసం నిరీక్షణ తప్పడం లేదు. మరోవైపు ప్రైవేట్ ట్రావెల్స్ భారీగా ఛార్జీలు పెంచడంతో ప్రయాణికులపై అదనపు భారం పడుతోంది. నగరంలోని ప్రధాన బస్టాండ్లతోపా టు ఉప్పల్, ఆరాంఘర్, ఎల్బీనగర్, కేపీహెచ్బీ, బోయిన్పల్లి, గచ్చిబౌలి ప్రాంతాల నుంచి కూడా ప్రత్యేక సర్వీసులను నడుపుతోంది. ప్రత్యేక బస్సుల్లోనూ మహిళల కు మహాలక్ష్మి పథకం ఉంద ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నారు. ఆది, సోమవారాల్లో ప్రయాణికుల రద్దీ మరింత పెరిగే అవకాశముండటంతో అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. పండుగ రద్దీని ఆసరాగా చేసుకుని ప్రైవే ట్ ట్రావెల్స్ నిర్వాహకులు టికెట్ ధరలను భారీగా



పెంచినట్లు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. సాధారణ రోజుల్లో విజయవాడకు ఏసీ స్లీపర్ టికెట్ ధర రూ.600-700 ఉండగా, ప్రస్తుతం రూ.1,400-1,700 వరకు వసూలు చేస్తున్నట్లు చెబుతున్నారు. హైదరాబాద్ నుండి సూర్యాపేటకు సాధారణ రోజుల్లో 200 ఉండగా ఇప్పుడు రూ. 400 పైనే ప్రైవేట్ ట్రావెల్స్ డిమాండ్ చేస్తున్నారు. విశాఖపట్నం, కరీంనగర్, వరంగల్, మహబూబ్నగర్ తదితర మార్గాల్లోనూ ఛార్జీలు గణనీయంగా పెరిగాయని ప్రయాణికులు వాపోతున్నారు. హైదరాబాద్లో మియాపూర్ నుంచి బాలానగర్ వై జంక్షన్ వరకు పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పండుగ సెలవులు ముగిసే సమయంలో తిరుగు ప్రయాణాల రద్దీ కూడా పెరిగే అవకాశముండటంలో ప్రయాణికులు ముందుగానే టికెట్లు బుక్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ అధిక ఛార్జీలు వసూలు చేస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని చెబుతున్నారు.

# తెలంగాణలోని 315 మండలాల్లో కరువు



**తక్షణ సాయం అందించండి**

**కేంద్ర మంత్రి శివరాజ్కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి..**

**డిసెంబరు 9న ఖమ్మం రండి: సీఎంకు ఆహ్వానం**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఎల్నినో కారణంగా తెలంగాణలోని 315 మండలాల్లో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, కేంద్రం తక్షణమే సాయం అందించాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శివరాజ్సింగ్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్' వీడియో కాన్ఫరెన్స్లో మంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణలో ఖేత్ బచావో కార్యక్రమాన్ని అక్టోబరు 22 నుంచి నవంబరు 30 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఎరువుల ధరలు, రాయితీలను హేతబద్ధీకరించాలని, ప్రధాన పంటలకు పరిమితి లేకుండా 100 శాతం కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు. అలాగే వీబీజీరామ్జీ పథకం కింద నిధుల కేటాయింపును పెంచాలని విజ్ఞప్తి చేశారు.

**సీతారామ కాలువలను పైపులైన్లుగా మార్చాలి**

సీతారామ ఎత్తిపోతల పథకంలో భూసేకరణ ప్రధాన సమస్యగా మారడంతో.. పంపిణీ కాలువను సాధ్యమైన చోట్ల పైపుల వ్యవస్థగా మార్చాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ విధానంతో సుమారు 9,767 ఎకరాల భూమి ఆదా కావడంతో పాటు భూసేకరణ వ్యయంలో రూ.2,148.74 కోట్ల వరకు తగ్గుతుందని వెల్లడించారు. ఈ మేరకు సీఎం రేవంత్రెడ్డితో భేటీ అయిన మంత్రి తుమ్మల.. పలు అంశాలను వివరించారు. దుమ్ముగూడెం ఆనకట్టపై దాదాపు రూ.30 లక్షల వ్యయంతో మీటరు నుంచి మీటరున్నర ఎత్తు వరకు ఇసుక బస్తాలను ఏర్పాటు చేస్తే సుమారు ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసే అవకాశం ఉందన్నారు. అలాగే ఖమ్మం నగరంలో భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పథకాలకు నిధులు విడుదల చేయాలని కోరారు. కల్లూరిగూడెం ఆయిల్పామ్ ఫ్యాక్టరీతో పాటు వెలుగుమట్ల హౌసింగ్ మోడల్ కాలనీని ప్రారంభించేందుకు డిసెంబరు 9న ఖమ్మం రావాలని ఆహ్వానించారు. మరోవైపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ మంత్రి తుమ్మల ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్గా తోలెం కల్యాణి, వైస్ చైర్మన్గా కాకా రాములును నియమించారు.

# ఇదేనా క్రీడలకు ప్రోత్సాహం?

**ఖేలో ఇండియా నుంచి కయాకింగ్, కెనోయింగ్ తొలగించాలనుకోవడం దుర్మార్గం.. ప్రభుత్వంపై ఆర్ఎస్పీ ఆగ్రహం**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ వేదికగా జరుగనున్న ఖేలో ఇండియా క్రీడాపోటీల జాబితా నుంచి కయాకింగ్, కెనోయింగ్ వాటర్ స్పోర్ట్స్ను తొలగించాలనుకోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ 'ఎక్స్' వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వ నిర్ణయంతో తమ భవిష్యత్తు అంధకారమవుతున్నదని గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారని ఆయన పేర్కొన్నారు. సొంత రాష్ట్రంలో జరుగుతున్న పోటీల్లో భాగస్వామ్యం లేకుండా చేయడం అణగారినవర్గాల ప్రతిభను ఉద్దేశపూర్వకంగా తొక్కిపెట్టడమేనని మండిపడ్డారు. ఒకవైపు సీఎం రేవంత్రెడ్డి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని, తెలంగాణను అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దుతామని భారీ ప్రకటనలు చేస్తూ, మరోవైపు క్షేత్రస్థాయిలో ఉన్న క్రీడాకారుల అవకాశాలను కాలరాయడం ప్రభుత్వ ద్వంద్వ నీతికి నిదర్శనమని దుయ్యబట్టారు. కయాకింగ్, కెనోయింగ్ ఒలింపిక్ స్థాయి క్రీడలని, గతంలో కాశ్మీర్లో జరిగిన ఖేలో ఇండియా వింటర్ గేమ్స్లోనూ వీటికి చోటు కల్పించారని గుర్తుచేశారు. అటువంటి ప్రాధాన్యత కలిగిన క్రీడలను, అవార్డులు సాధించిన గిరిజన బిడ్డలున్న విభాగాలను పకన పెట్టడం సామాజిక వివక్ష కాక మరేమిటని సూటిగా ప్రశ్నించారు. తక్షణమే కయాకింగ్, కెనోయింగ్ క్రీడలను ఖేలో ఇండియా ఈవెంట్ల జాబితాలో చేర్చి, తమ ప్రతిభను చాటుకునేందుకు గిరిజన విద్యార్థులకు పూర్తి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

# కేసీఆర్ ఫామ్ హౌస్కు గోదావరి నీళ్లు!

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన ఆరోపణ**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఆత్మ వంటి నీళ్లు, నిధులు, నియా మకాలన్న ఆశయాలను కేసీఆర్ ప్రభుత్వం తన కుటుంబానికే పరిమితం చేసుకుందని భువనగిరి లోక్ సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎల్నినో ప్రభావంతో నీళ్ల కోసం రైతులు అల్లాడుతుంటే.. కేసీఆర్ ఫామ్ హౌస్కు మాత్రం ఆ ప్రభావం లేకుండా గోదావరి నీళ్లను అక్రమంగా మళ్లించుకున్నారని సంచలన ఆరోపణచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రతి ఎకరానికి నీళ్లు తెచ్చామని గొప్పలు చెప్పుకున్న కేసీఆర్, అసలు కొండపోచమ్మ సాగర్ కట్టిందే తన ఎర్రవెల్లి ఫామ్ హౌస్ అవసరాల కోసమని విమర్శించారు. ఫామ్ హౌస్ పక్కనే 2017లో 58 ఎకరాల్లో పాండురంగచెరువును తవ్వి, ఎర్రవెల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఎప్పుడూ నీళ్లు ఉండేలా ఏర్పాటు చేసుకున్నారని దుయ్యబట్టారు. ఈ విషయమై బంధీభవన్లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫామ్ హౌస్లోని 3 ఎకరాల బావిలోకి నీటిని తరలించుకుంటున్నారని ఆరోపించారు. 100 శాతం సబ్సిడీతో రూ.12.54 కోట్ల ప్రజాధనాన్ని వెచ్చించి కేసీఆర్ తన సొంత ఫామ్ హౌస్లో డ్రిప్ ఇరిగేషన్ ప్లాంట్ పెట్టుకున్నారని, 300 ఎకరాల అసైన్డ్ భూములపై సర్వే జరుగుతున్నప్పుడు ఈ అక్రమ నీటి డైవర్షన్ వెలుగులోకి వచ్చిందని తెలిపారు. మొత్తం మీద మలిదశ ఉద్యమానికి కీలకమైన నీళ్లు, నిధులు, నియామకాలు అన్నీ కేసీఆర్ కుటుంబానికే దక్కాయన్నారు. 1600 మంది బలిదానాలతో సిద్ధించిన తెలంగాణను పదేళ్ల పాలనలో అప్పుల ఊబిలోకి నెట్టేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావుకు చెందిన ఆర్.వి.ఎమ్ కంపెనీ కాంట్రాక్టర్ల బిల్లుల విషయంలో ప్రభుత్వాన్ని బదనాం చేస్తూ బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు లేఖ రాయడాన్ని ఎంపీ చామల తప్పుపట్టారు. బీఆర్ఎస్ నేతలు భయపెట్టడం వల్లే నామా నాగేశ్వరరావు కంపెనీ ఇలాంటి అ సత్య లేఖలు రాస్తోందని ఆరోపించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు విద్యుత్ డిస్కంలను, సింగరేణిని నాశనం చేసి, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని స్థితిలో రాష్ట్రాన్ని వదిలేసి పోయారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్రెడ్డి సీఎం అయ్యాక పరిపాలనను గాడిన పెడుతుంటే కేటీఆర్, హరీష్ రావు చెరో దిక్కున ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ఫామస్కు చట్టవిరుద్ధంగా నీళ్లు తరలించిన వ్యవహారంపై కఠినచర్యలు ఉంటాయని, ఇందులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇరిగేషన్ అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ విడుదల

**ఏడాదిపాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు**

**షరతులు విధించిన న్యాయస్థానం**

**ఢిల్లీ ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఆదేశాలు**



**న్యూఢిల్లీ:** తిరంగా జెండాలతో ఆందోళన నేపథ్యం లో అరెస్టయిన కాక్రోచ్ జన తా పార్టీ (సీజేపీ) వ్యవస్థాప కుడు అభిజిత్ దీప్కే శనివారం విడుదలయ్యారు. రూ. 50 వేల బాండ్ సమర్పించ డంతో పాటు శాంతిభద్రతల కు విఘాతం కలిగించబోన ని హామీ ఇవ్వాలనే షరతుతో ఆయనను ఢిల్లీ కోర్టు విడు దల చేసింది. మెజిస్ట్రేట్ విచారణ అనంతరం మం దిర్ మార్గ్ పోలీస్ స్టేషన్ నుంచి ఆయన బయటకు వచ్చారు. ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ఎన్నికల అక్రమాల ఆరోపణలకు వ్యతిరేకంగా శుక్రవారం ఢిల్లీలోని కనాట్ ప్లేస్లో లెహ్రాదో తిరంగా పేరుతో నిరసన ర్యాలీ నిర్వహించేందుకుకార్య కర్తలు సిద్ధమయ్యారు. అయితే ర్యాలీకి ముందే పోలీ సులు అభిజీత్ దీప్కే, అఖిల భారత విద్యార్థి సంఘం (ఏఐఎస్ఏ) అధ్యక్షురాలు నేహా బోరాతో పాటు పలువురిని ముందస్తు నిర్బంధంలోకి తీసుకున్నారు. నేహా బోరాను నిర్బంధానికి సంబంధించిన ప్రక్రియ పూర్త యిన అనంతరం శనివారం తెల్లవారుజామున విడు దల చేశారు. అభిజీత్ దీప్కేపై మాత్రం శాంతిభద్రత లకు విఘాతం కలిగించారనే ఆరోపణలతో బీఎన్ఎస్ ఎస్లోని సెక్షన్లు 126, 170 కింద మరో కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. అక్టోబర్ 10న విమానంలో ఉండగానే అభిజిత్ దీప్కేను ఢిల్లీ విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్న సందర్భంలోనూ శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉందనే ఆరోపణతో ఆయనపై కేసు నమోదు చేశారు. ఆ సమయంలో ఏడాది పాటు శాంతిభద్రత లకు విఘాతం కలిగించబోనని హామీ ఇస్తూ ఆయనతో బాండ్లపై సంతకం చేయించినట్లు సమాచారం. కాగా, జంతర్ మంతర్ వద్ద అనధికారికంగా ప్రవేశించారనే ఆరోపణలపై సీజేపీ నాయకులు ఆశుతోష్ రంకా, సౌరవ్ దాస్ ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. గత వారం జంతర్ మంతరను నిరసన ప్రదర్శనలకుఅనుమతించిన ప్రదేశాల జాబితా నుంచి తొలగించ డంతో ఈ పరిణామం చోటుచేసుకుంది.

### అక్రమ నిర్బంధాలంటూ నేహా బోరా ఆగ్రహం

విడుదలైన అనంతరం నేహా బోరా ఢిల్లీ పోలీసుల తీరుపై, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. నిరసనకారులను నిర్బంధించడం చట్టవిరుద్ధ మని ఆరోపించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిలిపివేయాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయడంతో పాటు ఆయనను జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. మండి హౌస్ వద్ద తనను అదుపులోకి తీసుకుని మరు సటి రోజు ఉదయం 5 గంటల వరకు పోలీస్ స్టేషన్లోనే ఉంచారని నేహా బోరా తెలిపారు. చట్టాన్ని అనుసరిస్తున్నామని చెప్పే పోలీసులు.. వాస్తవంగా అందుకు విరు ద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అభిజీత్ దీప్కేతో సహా నిర్బంధంలో ఉన్న, అరెస్టయిన నిరసన కారులందరినీ వెంటనే విడుదల చేయాలని కోరారు.

### 150 మందికి పైగా నిర్బంధం

శుక్రవారం శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చూడటా నికి సుమారు 150 మందిని నిర్బంధించినట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. కనాట్ ప్లేస్లోని సెంట్రల్ పార్క్ చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేశారు. పార్క్ లోపల ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సిబ్బందిని మోహరించడంతో పాటు పరిసర ప్రాంతాల్లో అదనపు బలగాలను ఏర్పాటు చేశారు. మరోవైపు, ఎన్నికల కమి షన్ తన నిర్ణయాలకు సుప్రీంకోర్టు ఇప్పటికే ఆమోదం తెలిపిందని పేర్కొంటుండగా, ప్రతిపక్షాలు, సీజేపీ, విద్యార్థి సంఘాలు చేపడుతున్న తాజా నిరసనలను విదేశీ నిధులతో నడుస్తున్న కార్యక్రమాలుగా, అరాచ కాన్ని ప్రోత్సహించే ప్రయత్నాలుగా బీజేపీ అభివర్ణి స్తోంది. ఈ ఆరోపణలపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది.

# ధర్నాకు దిగుతాం

**పాదచారుల భద్రత అంశంపై సుప్రీం సీరియస్**

**అధికారుల తీరుపై ధర్మాసనం అసంతృప్తి**

**ప్రజల ప్రాణరక్షణ విషయంలో నిర్లక్ష్యమా?**

**నవంబర్ 25లోగా చర్యలు తీసుకోండి**

**కేంద్ర ప్రభుత్వానికి అల్టిమేటం**

**లేదంటే ఆందోళనకు దిగుతామని హెచ్చరిక**

**న్యూఢిల్లీ:** ఢిల్లీ హైకోర్టు సమీపంలో పాదచారులు రోడ్డు దాటేందుకు క్రాసింగ్ ఏర్పాటు చేయకపోవడంపై సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిం ది. తదుపరి విచారణలోగా ఈ సమస్యను పరిష్కరించకపోతే తామే ధర్నాకు దిగా ల్సి వస్తుందని హెచ్చరించింది. జస్టిస్ జేబీ పార్టివాలా, జస్టిస్ కేవీ విశ్వనాథన్లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. మధురా రోడ్డులోని ఈ ప్రాంతంలో నిత్యం న్యాయవాదులు, కక్షిదారుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయని ధర్మాసనం పేర్కొంది. పాదచారులు సురక్షితంగా రోడ్డు దాటేందకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేకపోవడం ఆందోళనకరమని తెలిపింది. అక్కడ ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసినప్పటికీ, స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్ కూడా అవసరమని సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దేశవ్యాప్తంగా రహదారుల వెంట పాదచారుల మార్గాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక అధికార సంస్థను గుర్తించాలని సుప్రీంకోర్టు గతంలోనే ఆదేశించింది. తొలుత ఐదు పట్టణాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని సూచించింది. పాదచారులకు సురక్షితమైన ఫుట్ పాత్లపై నడిచే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)() కింద ప్రాథమిక హక్కు అని జూన్ 19న ఇచ్చిన తీర్పులో స్పష్టం చేసింది.

## ఐదుగురి ప్రాణం తీసిన నూడుల్స్, టీ!

**ముంబై:** గ్రేటర్ నోయిడాలో ఘోర విషాదం నెలకొంది. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందడం తీవ్ర కలకలం రేపుతున్నది. రబూపురా ప్రాంతం నగ్లా శ్రీ పదమ్ గ్రామానికి చెందిన మహేశ్ (37), ఆయన భార్య లలిత (35), వారి పిల్లలు లడ్డూ (11), మిష్టి (7), సాక్షత్ (3) శనివారం ఉదయం మృతిచెందారు. పోలీసులు, వైద్య సిబ్బంది అక్కడకు చేరుకుని పరిశీలించారు. రాత్రి భోజనంలో ఐదుగురూ నూడుల్స్ తిని తర్వాత టీ తాగారని మహేశ్ తల్లి చెప్పారు. రెండూ కలిపి తీసుకోవడం వల్లే ఫుడ్ పాయిజన్ అయ్యి చనిపోయారేమో అని పోలీసులు అంచనా వేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టంకు పంపించారు. పరీక్షల నివేదికల్లో అసలు కారణాలు ఏంటనేది తెలుస్తుంది.

# పోలవరం-కావేరి ఒప్పుకోం

**పచ్చ కాంగ్రెస్ దారుణాలను**

**స్వచ్ఛ కాంగ్రెస్ అడ్డుకోవాలి**

**తెలంగాణ జలవనరులకు నష్టం**

**వాటిల్లితే ప్రజా ఉద్యమాలు తప్పవు**

**తెలంగాణ నీటిని తరలించేందుకు కుట్ర ...**

**చంద్రబాబు ప్లాన్కు రేవంత్ సహకారం**

**అధికారం శాశ్వతం కాదు ...**

**తెలంగాణ ప్రయోజనాలు ముఖ్యం**

**బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీష్**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** గోదావరి జలాలను పూర్తి స్థాయిలో ఆంధ్రప్రదేశ్కు తరలించేందుకు కుట్ర చేస్తున్న చంద్రబాబుకు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సహకరిస్తున్నారని బిఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీష్ రావు మండిపడ్డారు. గోదావరి నదికి మరణ శాసనం రాస్తున్న ఆంధ్రప్రదేశ్ కు, రేవంత్ రెడ్డి సహకరిస్తుండటం చరిత్రాత్మక ద్రోహమని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి నదిలో తెలంగాణకు చెందిన నీటి వాటాల్లో అన్యాయం జరిగినా, ఇచ్చంపల్లి నుంచి నదుల అనుసంధానం రద్దు అయినా ప్రజా ఉద్యమాలు ఉవ్వెత్తునా నిర్వ హించి తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పను న్నట్లుఆయన హెచ్చరించారు. వర్షాకాలంలో వరదలు వచ్చినా నీటిని రేవంత్ రెడ్డి ఒడిసి పట్టక, ఆంధ్రకు ప్రయోజనం చేశారని ఆరోపించారు. తెలంగాణ మీదుగా కృష్ణా, గోదావరి నదులు ప్రవహిస్తున్నా తెలంగాణలో నీటి కరువు, ఆంధ్రలో పచ్చని పంటలు ఎలా పండుతున్నాయని రేవంత్ రెడ్డిని నిలదీశారు. తనతో రేవంత్ రెడ్డి వస్తే దేవాదుల తదితర ప్రాజెక్టుల్లో నీళ్లు ఉన్నప్పుడు మోటర్లు ఆన్ చేయని అంశాన్ని రుజువు చేస్తానని సవాల్ విసిరారు. తెలంగాణలో ఎల్ నినో తెస్తున్న కరువుకు మించి కాంగ్రెస్ సర్కార్ కరువు తెచ్చిందని మండిపడ్డారు. శనివారం హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలోని ఇచ్చంపల్లి నుంచి గోదావరి-కావేరి నదుల అనుసంధానం చేపడితే ఆంధ్రప్రదేశ్ క నష్టమని ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర జలశక్తిశాఖ ఆధీనంలోని జాతీ య నీటి అభివృద్ధి సంస్థకు అక్టోబర్ 7న లేఖ రాయడంతోనే నవంబర్ మూడున గోదావరి-కావేరి అనుసంధానంపై ఎన్ఐబ్ల్యూడీఏ సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. చంద్రబాబు కేంద్రానికి రాసిన లేఖను మీడియాకు ఈ సందర్భంగా హరీష్ రావు చూపించారు. ఈ కుట్రను సీఎం రేవంత్ రెడ్డి అడ్డుకోని పక్షంలో తెలంగాణ సమాజం ఆయనను క్షమించదని హెచ్చరించారు. చంద్రబాబుకు సహకరిస్తున్న పచ్చకాంగ్రెసేనుస్వచ్ఛకాంగ్రెస్ నాయకులు అడ్డుకోని పక్షంలో వారిని చరిత్ర క్షమించదని హెచ్చరించారు.

గోదావరి-బనకచర గోదావరి-నల్లమల సాగర్ విఫలం కావడంతో మొత్తం తెలంగాణ నదీ జలాలను కబళించే కుట్రకు చంద్రబాబు తెరతీస్తే చంద్రబాబుకు దాసోహం చేస్తున్న రేవంత్ రెడ్డి నోరు మెదపడం లేదన్నారు. కేసీ ఆర్ హెచ్చరించినట్టు.. కత్తి పరాయి వాడిదే కానీ.. పొడిచే చెయ్యి మనోడిదే అన్న వ్యాఖ్యలను గుర్తుచేశారు. జలవనరులను కాపాడేందుకు ముం దస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమైన రేవంత్ రెడ్డి, నేడు ఎల్నినో పేరు చెప్పి చేతులు ఎత్తేశారని హరీష్ రావు మండిపడ్డారు.

సది మోటార్లు నడిపితే వరంగల్కు కరువు వచ్చేది కాదు దేవాదుల పది మోటర్లు నడిపితే వరంగల్ లో కరువు వచ్చేది కాదని హరీశ్రావు చెప్పారు. ఎన్డీఎస్ఏ అన్నారం, సుందిళ్ళ బాగా ఉన్నాయని, మేడిగడ్డ 7వబ్లాక్ పిల్లర్లలోని కొన్నింటిని రిపేర్ చేసి, వినియోగంలోకి తీసుకురావచ్చని నివేదికలు ఇచ్చినా, మూడేళ్ళ నుంచి రేవంత్ రెడ్డి రాజకీయ దూషణలతో కాలాయా పన చేయడంతో జలవనరులు ఆంధ్రకు తరలిపోయాయని ఆరోపించారు. గోదా వరి నీ టి వాటాలో 140 టీఎంసీలకు నష్టం వాటిల్లే ప్రమా దం గోదావరి నీటి వాటా 968 టీఎంసీల్లో ఇప్పటికే 933 టీఎంసీల నీటికి హైడ్రాలజీ క్లియరెన్స్ ఉందని, మిగతా 140 టీఎం సీలకు కేటాయింపులు ఇచ్చి ఇచ్చంపల్లి నుంచి కావేరి అనుసంధా నంలో 50శాతం వాటా కావాలని కేసీఆర్ ప్రభుత్వంలో కేంద్ర జలశక్తి తో వాదించి హక్కులను సాధించుకున్నామని చెప్పారు. దీనికి మద్దతు ఇస్తూ కర్ణాటక, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్ లేఖలు ఇచ్చాయని, అయితే రేవంత్రెడ్డి సహకారంతో చంద్రబాబు దీన్ని ప్రస్తుతం వ్యతిరేకిస్తూ పోలవరం నుంచి కావేరి లింకు ప్రణాళిక తీసుకువచ్చారని వివరించారు. పోలవరం నుంచి కావేరి అనుసంధానం ప్రాజెక్టు మొదలైతే తెలంగాణలోని ప్రాజెక్టులకు 140 టీఎంసీలు ప్రశ్నార్థకమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారం శాశ్వతం కాదు... తెలంగాణ శాశ్వరం మని రేవంత్ రెడ్డిని హరీష్ రావు హెచ్చరించారు. తెలంగాణకు ద్రోహం తలపెడితే కెలం గాణ సమాజం బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

### పోలీసు అభ్యర్థులకు సర్కార్ వంచన

రాష్ట్రంలో ఖాళీ ఉన్న 25 వేల పోలీసు ఉద్యోగాలకు కేవలం ఏడువేల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ పోలీసు అభ్యర్థులను దారుణంగా వంచించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్రావు ధ్వజమెత్తారు. రాత్రింబవళ్లు శ్రమిస్తూ పోలీసు ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న లక్షలాది మంది నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లిందని మండిపడ్డారు. శనివారం హరీశ్రావును హైదరాబాద్ నివాసంలో పలువురు పోలీసు ఉద్యోగ అభ్యర్థులు, నిరుద్యోగులు కలిశారు. వినతిపత్రం అందజేసి గోడు వెళ్లబోసుకున్నారు. ఖాళీలన్నీ భర్తీచేస్తామని ఊరిస్తూ వచ్చిన ప్రభుత్వం తమను నిలువునా ముంచిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా హరీశ్రావు మాట్లాడారు. పోలీసు ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న లక్షలాది మంది నిరుద్యోగ యువత ఆవేదన వ్యక్తం చేస్తుంటే, ఈ ప్రభుత్వానికి కనీసం చలనం లేకపోవడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు ఉద్యోగాల జాతర అంటూ నిరుద్యోగుల్లో ఆశలు రేపి, ఓట్లు వేయించుకుని, ఇప్పుడు ద్రోహం చేసిందని విమర్శించారు.

# రఘుదత్ డేగల ది గ్రేట్!

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** వందేభారత్-2026లో గుర్తింపు పొందిన కైటెకి ఇన్నోవేషన్స్ వ్యవస్థాపకుడు రఘుదత్ డేగలను 'ది గ్రేట్' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. దివ్యాంగుల జీవితాల్లో సౌలభ్యం, ఆత్మగౌరవం, స్వతంత్రతను పెంపొందించే వినూత్న సాంకేతిక పరిష్కారాల అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిపై ప్రశంసలు కురిపించారు. రఘుదత్ డేగలను కేటీఆర్ శనివారం తెలంగాణ భవన్లో కలిసి సంతోషం వ్యక్తంచేశారు. 'హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న కైటెకి ఇన్నోవేషన్స్ వందే భారత్-2026లో 26,000కు పైగా దరఖాస్తుల్లో టాప్-10 ఆవిష్కర్తల్లో స్థానం సాధించడం..అహ్మదాబాద్లో నిర్వహించిన గ్రాండ్ ఫినాలేలో స్పెషల్ క్యాటగిరీ అవార్డ్స్-డిసెబిలిటీ కింద అవార్డుతో పాటు రూ.11 లక్షల నగదు బహుమతి అందుకోవడం ఎంతో గొప్పవిషయమని కొనియాడారు. సంస్థ రూపొందించిన కీలక ఆవిష్కరణ 'గుకో బిడెట్' వ్యక్తిగత పరిశుభ్రతను మరింత సులభతరం చేయడంతో పాటు, బహిరంగ మరుగుదొడ్లలో దివ్యాంగులు స్వయంగా వినియోగించుకొనేలా రూపొందించారని వివరించారు. చేతితో నిర్వహించగలిగే వెర్షన్తో పాటు, పాదాలతో పెడల్ ద్వారా పనిచేసే వెర్షన్ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారని వెల్లడించారు. పారిశ్రామికవేత్తగా, దివ్యాంగుల హకులుసమ్మిళిత సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తున్న వ్యక్తిగా, శిక్షణ, కౌన్సెలింగ్, నాయకత్వ అభివృద్ధి రంగాల్లో 15 ఏండ్లకు పైగా అనుభవం కలిగిన రఘుదత్ తన వ్యక్తిగత అనుభవాల నుంచి స్ఫూర్తి పొందారని తెలిపారు. ఫోకోమీలియా అనే అరుదైన అవ-యవ అభివృద్ధి, తనకు ఎదురైన సవాళ్లను ఇతరులకు ఉ



పయోగపడే పరిష్కారాలుగా మార్చాలనే లక్ష్యంతో కైటెకి ఇన్నోవేషన్స్ ద్వారా కృషి చేయడం గొప్ప విషయమని కొనియాడారు. సమాజంలోని ప్రతి ఒకరికీ సమాన అవకాశాలు, స్వతంత్ర జీవనం, గౌరవప్రదమైన జీవన ప్రమాణాలు అందేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలనే ఆయన ప్రయత్నాలు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# మెడికోల కార్ రేసింగ్కు దంపతుల బలి

**రెండు థార్ వాహనాలతో**

**రారెత్తించిన మెడికల్ స్టూడెంట్స్**

**ముందు వెళుతున్న ద్విచక్ర**

**వాహనాన్ని ఢీకొట్టిన ఓ కారు**

**భార్య అక్కడికక్కడే మృతి, చికిత్స**

**పొందుతూ భర్త కూడా..**

**భర్త షాకీర్పై నుంచి ఒకదాని**

**తర్వాత మరో కారు..**



**భూత్పూర్, అక్టోబరు 17 :** వాళ్లు వైద్య విద్యార్థులు! మహబూబ్నగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చదువుతున్నారు! వనపర్తి జిల్లా ఆత్మకూర్ నుంచి రెండు మహీంద్రా థార్ కార్లలో మహబూబ్నగర్కు కార్ రేసింగ్ పెట్టుకున్నారు! మధ్యలో వాహనం అదుపు తప్పి ముందు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది! ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించారు! డాక్టర్లుగా ప్రాణాలు పోయాల్సిన వాళ్లు ఇంకా వైద్య విద్యార్థులుగా ఉండగానే తీవ్ర నిర్లక్ష్యంతో రెండు నిండు ప్రాణాలను బలి తీసుకున్నారు!

బైక్ రేసింగ్ కారణంగా గతంలో నలుగురు దుర్మరణం పాలవ్వగా.. కార్ రేసింగ్కు ఇప్పుడు ఇద్దరు అసువులు బాశారు. ఈ ఘటన భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామం వద్ద శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు, స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం.. భూత్పూర్ మండలం అమిస్తాపూర్కు చెందిన భార్యాభర్తలు ఎండీ షాకీర్ (46), షహానా బేగం(40) శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై జిల్లా కేంద్రంలో జరుగుతున్న శుభ కార్యానికి బయలుదేరారు. అదే సమయంలో వైద్య విద్యార్థులు వనపర్తి జిల్లా ఆత్మకూరు నుంచి మహబూబ్నగర్కు వెళుతూ రెండు మహీంద్రా థార్ వాహనాల్లో అతి వేగంగా దూసుకొచ్చారు. అమిస్తాపూర్ దగ్గర రోడ్డు మరమ్మతు జరుగుతుండడంతో ఓ థార్ వాహనం అదుపు తప్పి ముందు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దాంతో, భార్యాభర్తలు ఇద్దరూ ఎగిరిపడ్డారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో షహానా బేగం అక్కడికక్కడే మరణించారు. భర్త షాకీర్ కాళ్లపై నుంచి ఒకదాని తర్వాత మరొకటిగా రెండు కార్లు వెళ్లడంతో ఆయన కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. తొలుత ఒక కారు ఢీకొట్టడంతో కిందపడిన షాకీర్ కాళ్లపై నుంచి వెనుక వచ్చిన మరో థార్ వాహనం తొక్కుకుంటూ వెళ్లిందని స్థానికులు చెబుతున్నారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ శనివారం మరణించారు. మూడేళ్ల చిన్నారి ఆయారా గాయాలతో బయటపడింది. ఆ దంపతులకు మొత్తం ముగ్గురు పిల్లలున్నారు. తల్లిదండ్రులు చనిపోవడంతో పిల్లలు అనాథలుగా మారారు. కారు నడుపుతున్న వికారాబాద్కు చెందిన థర్డ్ ఇయర్ మెడికల్ స్టూడెంట్ చాకలి నితిన్పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆ కారులో అతనితోపాటు పెద్దపల్లికి చెందిన విష్ణువర్ధన్, ములుగు జిల్లాకు చెందిన వనపర్తి హేమంత్ ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి కారణమైన రెండు కార్లను స్టేషన్కు తరలించారు. కాగా, ఆరు నెలల క్రితం బైక్ రేసింగ్ కారణంగా ప్రస్తుతం ప్రమాదం జరిగిన ప్రాంతానికి నాలుగు కిలోమీటర్ల దూరంలోనే కారును బైక్ ఢీకొట్టిన ప్రమాదంలో నలుగురు చనిపోయారు. అయినా, రేసింగ్లను అదుపు చేయకపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



# దాండియా వేడుకల్లో విషాదం

**నాదరుల్లోని ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో ప్రమాదం**

**కూలిపోయిన లైటింగ్ క్రేన్.. నిప్పు రవ్వలు పడి ఒక్కసారిగా ఎగసిన మంటలు.. ఒకరి మృతి.. 25 మందికి పైగా గాయాలు**

**ఐదుగురి పరిస్థితి విషమం**

**ప్రజా దీవెన, హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదరుల్ లోని ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘోర ప్రయాదం చోటుచేసుకున్నది. సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన దాం డియా ఈవెంట్లో అకస్మాత్తుగా చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో విద్యార్థిని సోని(వనపర్తి) మృతిచెందినట్లుగా సమాచారం. వేడుకల్లో భాగంగా ప్రాంగణం లో ఏర్పాటు చేసిన భారీ లైటింగ్ స్టాం డ్, డెకరేషన్ సిస్టమ్లో షార్ట్ సర్క్యూట్ వల్ల ఒక్కసారిగా నిప్పురవ్వలు ఎగసిపడి మంటలు చెలరేగాయి. ఆ మంటల ధాటికి అక్కడి విద్యుత్ పరికరాలు, లైటింగ్ సిస్టమ్ అమాంతం కిందపడి పోయాయి. అదే సమయంలో అక్కడ డాన్స్ చేస్తున్న విద్యార్థులు ప్రాణభయంతో చెల్లాచెదురుగా పరుగులు తీశారు. ఈ క్రమం లో లైటింగ్ పరికరాలు పడటంతో పాటు తొక్కిసలాట జరిగింది. వేడుకల సమయంలో ఒక్కసారిగా వీచిన ఈదురు గాలులకు ఈవెంట్ కోసం ఏర్పాటు చేసిన లైటింగ్ క్రేన్ కూలిపడిందని, ఈ ఘటన లో 25 మందికిపైగా విద్యార్థులు గాయపడినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రు లను చికిత్స నిమిత్తం ప్రత్యూష ఆస్పత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కామినేని, ఓవైసీ ఆస్పత్రులకు తరలించినట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే కాలేజీ యాజమాన్యం, తోటి విద్యార్థులు అప్రమత్తమయ్యారు. కింద చిక్కుకున్న వారిని వెలికితీసి, తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రైవేట్ ఆసు పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసు లు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. లైటింగ్ సిస్టమ్ ఏర్పాటులో నిర్వాహ కుల నిర్లక్ష్యమా, సాంకేతిక లోపమమా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రమాదంపై సీఎం దిగ్భ్రాంతి

నాదరుల్లోని ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ప్రమా దంలో విద్యార్థి మృతి చెందడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాం తి వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబానికి ప్రగాఢసాను భూతి తెలిపారు. ప్రమాదం లో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రమాదానికి కారణమైన వారిని గుర్తించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జరిగిన సంఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ కూడా ఎక్స్ వేదికగా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవా లని ఆకాంక్షించారు. అదే విధంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కూడా ఘటనలో విద్యార్థి మరణంపై సంతాపం వ్యక్తం చేశారు.

# త్వరలో హైదరాబాద్లో సర్ వ్యతిరేక సభ

**సీజే ఉంటే జ్ఞానేశ్ నియామకం జరిగేది కాదు**

**దుర్మార్గ చర్యలతో బీజేపీ అధికారంలో ఉంది**

**ఎమ్మెల్సీ ఎన్నికలపై అన్ని మిత్రపక్షాలను కలుస్తాం**

**చైనా ఆక్రమణలు చెప్పే ధైర్యం కేంద్రానికి లేదు**

**చిట్ చాట్లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :**కాంగ్రెస్ శ్రేణులు ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న నామినేటెడ్ పదవుల భర్తీ మరి కొన్ని రోజులు అలస్యం కానుంది. దసరా పండుగ తర్వాత వీలైనంత తొందరలో పోస్టుల భర్తీ జరుగు తుందని టీపీసీస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల ప్రధానా ధికారి (సీఈసీ) నియామక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యుడిగా ఉంటే జ్ఞానేశ్‌కు మార్ నియామకం జరిగేది కాదన్నారు. సరి అక్రమా లకు వ్యతిరేకంగా త్వరలో హైదరాబాద్లో మహా సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. శనివారం గాంధీభవన్లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ ప్రొఫషనల్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీగౌడ్లతో కలిసి ఆయన మీడియా ప్రతినిధు లతో ఇష్టాగోష్ఠి (చిటచాట) నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని ఇండియా కూటమిలోని అన్ని మిత్ర పక్షాలను కలుస్తామని చెప్పారు. ఢిల్లీలో, జాతీయ స్థాయిలో రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న బీజేపీ ఇక్కడ మాత్రం హక్కులను కాపాడాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదమని మండిపడ్డారు. రాహుల్ గాంధీ, ప్రియాంక రాజ్యాంగ హక్కులు కాపాడాలనే నినదిస్తున్నారని ఒక ప్రశ్నకు బదులుగా చెప్పారు. దేశంలో తమ పార్టీ బలహీనపడిన ప్రతి సందర్భం లో బీజేపీ పాకిస్తాన్, బంగ్లాదేశ్ అనే విదేశీ అంశాన్ని తెరపైకి తెస్తోందని ఆరోపించారు. అధికారంలో శాశ్వ తంగా ఉండాలనే దురాలోచనతో ఎన్నికల కమిషన్ ను చేతుల్లో పెట్టుకుని దుర్మార్గాలకు పాల్పడుతోందని చెప్పారు. బిహార్, పశ్చిము బెంగాల్, మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్నికల్లో ఓట్లో ఓట్లో చోరీతోనే చోరీతోనే చే బీజేపీ గెలిచించని చెప్పారు. సెక్యులర్, ఎస్సీ, ఎసీ, మైనారిటీలు పేదవర్గాల ఓట్లను తొలగించి బీజేపీ గెలుస్తోందన్నారు. ఓటరు జాబితా స మగ్ర ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియను వ్యతి రేకిం చడం లేదని, అరులైన బీజేపీ వ్యతిరేకుల ఓట్లను తొల గించడాన్నే వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. గతం లో 2002లో జేమ్స్ మైకెల్ లింగ్డో (జేఎం లింగ్లో ) సీఈసీగా ఉన్న సమయంలో సర్ జరిగిందని అప్పుడు ఇలాంటి అక్రమాలు జరగలేదని చెప్పారు. టీఎన్ శేషన్ కృష్ణమూర్తి హయాంలో ఎన్నికల కమిషన్ తటస్థంగా వ్యవహరించి కమిషన్కు మంచి పేరు తెచ్చిందని టీపీసీసీ చీఫ్ గుర్తు చేశారు. సర్లో భాగంగా ఒక్క తెలంగాణలోనే 93 లక్షల ఓట్ చోరీతో 27 శాతం ఓట్లు తొలగించారని, ఇందులో ముస్లింలు, ఆదివాసీల ఓట్లే అధికమని, ముషీరాబాద్ నియోజకవర్గంలో ఇదే జరిగిందని తెలిపారు. దాదాపు 500 ఓట్లను ఒకే సామాజిక వర్గానికి చెందిన ఓట్లను తొలగించాలని ప్రింటెడ్ కాపీలో ఫామ్ -7 ను సమర్పించారని ఆరోపించారు. 13 ఏళ్ల మోడీ పాలనలో ఒక్క సామాన్యుడికీ మేలు జరగ లేదని, అదానీ, అంబానీ తదితర సంపన్నులకేమేలు జరిగిందని ఆరోపించారు. చైనా భారత భూభాగంలోకి చొచ్చు కొచ్చినా బీజేపీ మాట్లాడడం లేదు, ఆ విషయం చెప్పే దమ్ము ధైర్యం, నరేంద్ర మోదీకి లేదని మహేష్ కుమార్ గౌడ్ నిప్పులు చెరిగారు. కేరళం మంత్రి రమేష్ చెన్నితల ఎన్నికల కమిషను సమర్థిస్తూ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టంచేశారు. కేంద్ర సంస్థలైన సీబీఐ, ఈడీ, ఈసీలను ఎన్నికల కమిషన్ దుర్వినియోగం చేస్తోందని విమర్శిం చారు. అందుకు ఈడీ, సీబీఐ నమోదు చేసిన కేసులే నిదర్శనమని తెలిపారు. సీబీఐ నమోదు చేసిన కేసుల్లో 97 శాతం ప్రతిపక్షాలపైనే నమోదు చేసిందని చెప్పారు. మహారాష్ట్రలో 3 నెలల వ్యవధిలో అసెంబ్లీ, పార్లమెం టు ఎన్నికల ఫలితాలు ఎలా మారుతాయని ప్రశ్నిం చారు. వినాశకాలే విపరీత బుద్ధి అని బీజేపీ పతనం క తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

# దుర్గామాత మండపంలో దుర్ఘటన

**దుర్గా మండపం వద్ద దుర్ఘటన.. 17 మంది మృతి**

**40 మందికి పైగా గాయాలు**

**క్షతగాత్రులకు సీఎం సువేందు అధికారి పరామర్శ**

**కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరా**

**ప్రధాని మోడీ దిగ్భ్రాంతి..**

**మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం**

**అమిత్ షా రేపటి బెంగాల్ పర్యటన వాయిదా**



**కోల్కతా:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్కతాలోని ఉత్తర ప్రాంతంలో శనివారం రాత్రి ఘోర విషా దం చోటుచేసుకుంది. చోర్ బగాన్ సార్వజనిన్ దుర్గా పూజా మండపం వద్ద తొక్కిసలాట జరగడంతో 17 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. గాయపడిన వారిలో దాదాపు 40 మందిని ఎంసీహెచ్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుల్లో మహిళలు, ఒక చిన్నారి కూడా ఉన్నట్టు తెలుస్తోంది. వర్షం కారణంగా మండపాన్ని సందర్శిం చేందుకు వచ్చిన భక్తుల రద్దీ పెరగడంతో.. శారదా పార్క్ వైపు ఉన్న నిష్క్రమణ ద్వారం వద్ద ఈ ఘటన జరిగినట్లు వెల్లడించారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. ప్రస్తుతం మండపంలోకి సందర్శ కుల ప్రవేశాన్ని నిలిపివేశారు. మండపం ప్రవేశ, నిష్క్ర మణ ద్వారాలు ఇరుకుగా ఉండటంతో పాటు ఆ ప్రాం తంలో వెలుతురు కూడా సరిగా లేదని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. తొక్కిసలాటలో పలువురు స్పృహ కోల్పోయారని, క్షతగాత్రులను మోటా ర్సైకిళ్లపై ఆసుపత్రు లకు తరలించారని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ అగర్వాల్ ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని సమీ క్షించారు. చికిత్స పొందుతున్న వారిని పరా మర్శించి ఘటనను ఆడిగి తెలుసుకున్నారు. మాజీ సీఎం మమతా బెనర్జీ.. ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

### మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం

ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పు న పరిహారం ప్రకటించారు. బాధితులకు అవసరమైన వైద్య సహాయం అందించాలని అధికార యంత్రాంగా న్ని ఆదేశించారు. పండుగల సమయంలో భారీగా భక్తులు తరలివచ్చే ప్రాంతాల్లో జనసమ్మర్థాన్ని నియంత్రించడం, అత్యవసర నిష్క్రమణ మార్గాలను అందు బాటులో ఉంచడం ఎంత ముఖ్యమో ఈ ఘటన మరో సారి గుర్తుచేసింది. తొక్కిసలాటకు దారితీసిన పరిస్థితులు, భద్రతా ఏర్పాట్లలో ఏవైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలపై అధికారిక దర్యాప్తు వివరాలు వెలువడాల్సి ఉంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప.బెంగాల్ ముఖ్య మంత్రితో మాట్లాడారు. పరిస్థితిని ఆరా తీశారు. సోమ వారం నాటి పర్యటనను రద్దు చేసుకున్నారు.

# చమురు కొనుగోళ్లకు

### ట్రంప్ నిర్ణయంతో భారీ ఊరట

**రష్యా నుంచి చమురు కొనుగోలుకు వెసులుబాటు**

**రష్యాతో పాటు భారత్, చైనాకు ప్రయోజనం**

**న్యూఢిల్లీ:** రష్యాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆంక్షలు తొలగించడంతో రష్యా నుంచి భారత్ చమురుకొను గోళ్లు కొనసాగనున్నాయి. దీంతో భారత్తో పాటు చైనాకు ఇతర రష్యా చమురు దిగమతి దేశాలకు భారీ ఊరట లభిం చింది. ట్రంప్ ఆంక్షల మినహాయింపు భారత్కు తాత్కాలిక ఉపశమనం ఇస్తుందని దీనిపై నిశ్చింతకు అవకాశం లేదని జీటీఆర్ ఐ పేర్కొంది. 6 మినహాయింపు 100 శాతం వరకు అదనపు సుంకాల నుంచి తాత్కాలిక ఉపశమనం కల్పిస్తుం దని, అమెరికా సుంకాలను పునరుద్ధరించే అవకాశం ఉంటుం దని, వాణిజ్యపరమైన నిబంధనల ప్రకారం చమురు కొనుగోలు చేయాలని జీటీఆర్ భారత్ను శనివారం నాడు కోరింది. రష్యా నుంచి భారత్ సెప్టెంబర్లో రోజుకు సగటున 1.82 మిలియన్ బ్యారెళ్ల రష్య ముడి చమురును దిగుమతి చేసుకుంది. అమెరికా 100 శాతం సుంకాల విధింపు హెచ్చరి కతో అక్టోబర్ లో చమురు దిగుమతులు తగ్గాయి. రోజుకు సగటున 1.8 నుంచి 1.0 మిలియన్ బ్యారెళ్ల చమురును భారత్ దిగుమతి చేసుకుంది. రష్యా నుంచి ప్రధాన చమురు కొనుగోలుదారులపై కొత్త చట్టం ద్వారా విధించిన ఆంక్షలు, సుంకాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మినహాయించ డంతో రష్యా నుంచి భారత్ తిరిగి చమురు దిగుమతులు పెంచే అవకాశం ఉంది. రష్యా నుంచి చమురు, గ్యాస్ దిగు మతి చేసుకునే ఐదు పెద్ద దేశాలకు చెందిన వస్తువులపై 100 శాతం సుంకాలు, రష్యా చమురట్యాంకర్లపై ఆంక్షలను ఆమె రికా విధించింది. అమెరికా తన అవసరం కోసం రష్యా నుంచి డీజిల్ దిగుమతి చేసుకోవడానికి ఆంక్షలు సడలించింది. ఈ మినహాయింపు భారత్కు మాత్రమే ప్రత్యేకమైనది కాదు.

చైనాకు ఇతర రష్యా చమురు కొనుగోలు దేశాలకు కూడా ఉపశమనం కలిగించనుంది. సెప్టెంబర్లో భారత్ రష్య నుంచి సగటున రోజుకు 1.82 మిలియన్ బ్యారల్ల చమురు దిగుమతి చేసుకుంటే, చైనా సగటున రోజుకు 1.49 మిలియన్ బ్యారేళ్ల చమురును దిగుమతి చేసుకుంది. 100 శాతం టారిఫ్ హెచ్చరికలకు ముందు జూన్లో భారత్ రోజుకు 2.6 మిలియన్ బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంది. సుంకాల ఉపశమనం వెనక్కి తీసుకునే వీలుందని, వాషింగ్టన్ ఎప్పుడైనా సుంకాలను పునరుద్ధరించవచ్చని, ఇది భారత్తో పాటు ఇతర కొనుగోలుదారులను అనిశ్చితిలో పడేస్తుందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర) పేర్కొంది. భారత్ తో జరుగుతున్న ద్వైపాక్షిక వాణిజ్య చర్చల్లో రాయితీలను రాబట్టేందుకు సుంకాల ముప్పును పునరుద్ధ రించే అవకాశం అమెరికా ఉందని పేర్కొంది. అమెరికా ఒత్తిడితో రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గించుకున్న భారత్ ఎక్కువ ధర ఉన్నప్పటికీ అమెరికా, యూఏఈల నుంచి కొనుగోళ్లు పెంచింది. దేశ మొత్తం చమురు దిగుమతుల్లో రష్యా చమురు వాటా జులైలో 51 శాతంగా ఉంటే, ఆగస్టు నాటికి 44 శాతానికి పడిపోయిందని జీటీఆర్ ఐ పేర్కొంది. వచ్చే సంవత్సరం జనవరి 10 వరకు అమెరికా సుంకాల పెంపు నుంచి చైనాకు రక్షణ ఉంది. అమెరికా ప్రయోజనాల ప్రకారమే సుంకాల నిర్ణయం ఉంటుందని జీటీఆర్ తెలి పింది. అక్టోబర్ 16న రష్యాపై ఆంక్షలు సడలిస్తూ కొన్ని ఆంక్షల నిలిపివేయడం అమెరికా జాతీయ ప్రయోజనాలకు అనుకూ లమని ట్రంప్ స్పష్టం చేశారు. భారత్కు తాత్కాలికంగా ఊరట లభించినా, వాణిజ్య ఒప్పందం అనుకూలంగా జరిగే వరకు అమెరికా ఒత్తిడి కొనసాగే అవకాశం ఉంది.

# అంతర్జాలంలో నిషేధం అసమంజసం

**నిషేధం కంటే వినియోగంపై పరిమితి ఉండాలి**

**ఒకవైపు హక్కులను కాపాడాలి..**

**మరోవైపు రక్షణ చర్యలు ఉండాలి**

**ఆన్లైన్లో చిన్నారులపై వేధింపులను అరికట్టాలి**

**యూఆర్ఎల్స్‌తో డేటాబేస్ అభివృద్ధి చేయండి**

**పిల్లలకు ఇంటర్నెట్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ, :** పిల్లల ఇంటర్నెట్ వినియోగంపై వయసు ఆధారంగా సంపూర్ణ నిషేధం విధించడం సమంజసం కాదని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఇంటర్నెట్‌ను వినియోగించుకునే పిల్లల హక్కులను కాపాడుతూనే, ఆన్‌లైన్ వేధింపుల నుంచి వారికి రక్షణ కల్పించాలని పేర్కొంది. బాలల లైంగిక వేధింపులకు సంబంధించిన అశ్లీల కంటెంట్‌ను వేగంగా గుర్తించి తొలగించేందుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటుచేయాలని కేంద్ర ప్రభుత్వం, డిజిటల్ వేదికలను ఆదేశించింది. ఇంటర్నెట్ వినియోగ స్వేచ్ఛ, పిల్లల భద్రత పరస్పర విరుద్ధమైనవి కావని కోర్టు అభిప్రాయపడింది. సంపూర్ణ ఆంక్షలు విధిస్తే పిల్లలు నియంత్రణలేని, ప్రమాదకరమైన వెబ్‌సైట్ల వైపు మళ్లే అవకాశం ఉందని హెచ్చరించింది.

### జాతీయ డాటా బేస్ ఏర్పాటు

ఆన్‌లైన్‌లో బాలల లైంగిక వేధింపులకు సంబంధించిన కంటెంట్ కొనసాగుతుండటంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. ఒక వేదికలో తొలగించిన కంటెంట్ ఇతర వేదికల్లో కూడా గుర్తించి తొలగించేలా సమన్వయ వ్యవస్థ లేదని ఎత్తిచూపింది. ఈ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని, జాతీయ డాటాబేస్ ఏర్పాటుకు మార్గదర్శకాలు రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఒక అంశంపై ఒకే ఫిర్యాదు అందితే, దాని ఆధారంగా కంటెంట్‌ను తొలగించడం లేదా డాటాబేస్‌లో చేర్చడం తగదని న్యాయస్థానం స్పష్టంచేసింది. తప్పుగా గుర్తించిన కంటెంట్‌పై ఫిర్యాదు చేసేందుకు, పరిష్కారం పొందేందుకు ప్రత్యేక వ్యవస్థ ఉండాలని సూచించింది.

### పాఠశాల స్థాయి నుంచే అవగాహన

బాలల్లో ఆన్‌లైన్ భద్రతపై అవగాహన పెంచేందుకు ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే విస్తృత ప్రచార, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. ఇంటర్నెట్‌లో ఎదురయ్యే ప్రమాదాలను పిల్లలు గుర్తించడం, వేధింపులు లేదా బెదిరింపులు ఎదురైనప్పుడు భయపడకుండా సహాయం కోరడం వంటి అంశాలపై వారికి అవగాహన కల్పించాలని సూచించింది. బాలలపై ఆన్‌లైన్ వేధింపులకు సంబంధించిన కంటెంట్ వ్యాప్తిని అరికట్టడంతోపాటు వారి రాజ్యాంగ హక్కులు, స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడటమే ఈ ఆదేశాల ప్రధాన ఉద్దేశమని స్పష్టంచేసింది. పిల్లల రక్షణ పేరుతో ఏకపక్ష ఆంక్షలు విధించకుండా, పొరపాటున కంటెంట్‌ను తొలగించే పరిస్థితులు తలెత్తకుండా సమతుల్యమైన వ్యవస్థను అమలుచేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది.

### వయోపరిమితి మాత్రమే రక్షించదు: నల్సార్

ఆన్‌లైన్ హాని నుంచి పిల్లలను రక్షించడానికి వయోపరిమితి మాత్రమే సరిపోకపోవచ్చని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, ఇండియా గవర్నెన్స్ అండ్ పాలసీ ప్రాజెక్ట(గ్యాప్)కు చెందిన తాజా నివేదిక హెచ్చరించింది. యువ వినియోగదారులకు తమ సేవలు కలిగించే ప్రమాదాల పట్ల డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను మరింత జవాబుదారీగా చేసే విస్తృతమైన చట్టం అవసరమని కూడా ఆ నివేదిక పిలుపునిచ్చింది. పిల్లల భద్రత ఆవశ్యకత:భారతదేశానికి వయస్సుకు తగిన డిజిటల్ పాలన మార్గాలు అనే శీర్షికతో ఉన్న ఈ నివేదిక కనీస వయోపరిమితి నిబంధనలతో పాటు ప్లాట్‌ఫారమ్‌లపై అమలు చేయదగిన బాధ్యతలు, బలమైన నియంత్రణ సామర్థ్యం, ఆన్‌లైన్ సేవల రూపకల్పనలోని భద్రతా చర్యలు తప్పనిసరిగా ఉండాలని సూచించింది.

### ఆ బాహ్య శక్తుల వల్లే ఈ అనిశ్చితి

కొన్ని బాహ్యశక్తుల ప్రభావం కారణంగానే నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ స్నాతకోత్సవ నిర్వహణలో అనిశ్చితి ఏర్పడిందని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ విమర్శించారు. కొందరు విద్యార్థులు ఆయన స్నాతకోత్సవ హాజరు ప్రతిపాదనను వ్యతిరేకించిన కొన్ని వారాల తర్వాత సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో జరిగిన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో విశ్వవిద్యాలయ చాన్సలర్ హోదాలో ఆయన ప్రసంగిస్తూ 'అణచివేత అనే పిరికితనం కంటే బహిరంగ చర్చ అనే పవిత్రత'ను ఎంచుకున్నందుకు విద్యార్థులను ప్రశంసించారు. 'కొన్ని బాహ్యశక్తుల ప్రభావంతో తలెత్తిన ఊహించని, దురదృష్టకర పరిస్థితులు అనిశ్చితిని తీసుకువచ్చాయి. దీనివల్ల ఈ కార్యక్రమం మనం ఆశించిన విధంగా జరగకపోవచ్చునని కొంతకాలం పాటు అనిపించింది.' అని ఆయన అన్నారు. అయితే ఆ బాహ్యశక్తులు ఎవరన్న విషయాన్ని సీజేఐ వెల్లడించ లేదు. 'కొద్దిమంది నిజాయితీ లేని వారి కుట్రలను, నిజాయితీపరులైన బహుజనుల సంకల్పం అధిగమించగలదని మీరు మోసపు తెరను తొలగించి వెల్లడించారు' అని పట్టభద్రులవుతున్న విద్యార్థులను ఉద్దేశించి సీజేఐ పేర్కొన్నారు. న్యాయవిద్య అంటే కేవలం శాసనాలు, పూర్వ తీర్పులను క్షుణ్ణంగా అధ్యయనం చేయడం మాత్రమే కాదని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# కనగల్ కన్నెబాయితండాలో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

**లబ్ధిదారు కుటుంబంలో వెల్లి వి రిసిన ఆనందం**

**పేదల సొంతింటి కలసాకారమే ప్రభుత్వ లక్ష్యమన్న ఆర్టిఏ మెం బర్ రాజిరెడ్డి**



**ప్రజా దీవెన, కనగల్:** పేద కుటుం బాలకు సొంతింటి కలను సాకా రం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిర మ్మ ఇళ్ల పథకం మరో కుటుంబం లో ఆనందాన్ని నింపింది. ఇస్లాం నగర్ గ్రామపంచాయతీ పరిధి లోని కన్నెబాయి తండాలో ప్రభు త్వం మంజూరు చేసిన ఇందిర మ్మ ఇంటిలో రజిత కుటుంబ స భ్యులు నూతన గృహప్రవేశం ని ర్వహించారు. ఈ సందర్భంగా కు టుంబ సభ్యులు ఆనందోత్సాహా ల మధ్య వేడుకను ఘనంగా జ రుపుకున్నారు. రజిత కుటుంబం నూతన గృ హంలోకి అడుగుపెట్టిన సంద ర్భంగా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, యువజన నాయకులు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాం క్షలు తెలిపారు. ప్రభుత్వ సంక్షే మ పథకాలతో పేద, మధ్యతరగ తి కుటుంబాలకు సొంతింటి కల నెరవేరడం సంతోషకరమని వా రు పేర్కొన్నారు.

**ప్రతి పేద కుటుంబానికి సొంతింటి భరోసా**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అ ర్హులైన పేద కుటుంబాలకు సొం తింటి కలను నిజం చేసే దిశగా ప్ర భుత్వం కృషి చేస్తోందని ఈ సం దర్భంగా నాయకులు పేర్కొన్నా రు. సొంతింటిలో నివసించాలనే చిరకాల ఆకాంక్ష నెరవేరడం కు టుంబాలకు భద్రతతో పాటు ఆ త్మవిశ్వాసాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో న ల్గొండ ఆర్టీఏ మెంబర్ కూసు కుం ట్ల రాజిరెడ్డి, కనగల్ మాజీ ఎంపీ పీ కరీం, ఇస్లాంనగర్ సర్పంచ్ జా నయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు స లీం, కనగల్ మండల మైనారిటీ అధ్యక్షుడు షబ్బీర్, ఇస్లాంనగర్ గ్రామ కాంగ్రెస్ పెద్ద ఖాదర్, మా ర్కెట్ మాజీ సభ్యులు శ్రీను, సునీ ల్, నవీన్, గ్రామపంచాయతీ కా ర్యదర్శి నర్సిరెడ్డి, వార్డు మెంబర్ నజీర్, యూత్ అధ్యక్షుడు స లీం, యూత్ ఉపాధ్యక్షుడు ఉమ ర్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత సన్నిధిలో ఘనంగా మహా అన్నదనం



**కనగల్:** మండలంలోని బుడుమర్లపల్లిలో దుర్గామాత సన్నిధిలో దేవి శరన్నవరాత్రులతో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు శనివారం ఏడవ రోజు అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు తీసుకొని పిల్లల పాపలను సుఖ సంతోషాలతో చూడాలని దుర్గామాతని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో దుర్గామాత విగ్రహం దాత గోనె రవీందర్ రావు, గ్రామ సర్పంచి కారింగు జానయ్య గౌడ్, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, దుర్గామాత, భవనాలు , గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు

# ఎంపీ నిధులతో తిరుమలరాయినిగూడెంలో వీధి లైట్లు ప్రారంభం



**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం తిరుమలరాయినిగూడెం గ్రామంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధులతో ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్ మరియు వీధి లైట్లను గ్రామ సర్పంచ్ చాడ కవిత – సురేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎంపీ నిధులతో గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తున్నందుకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఎఫెక్ట్‌తో జాతీయ రహదారిపై బారులు తీరిన వాహనాలు

**చౌటుప్పల్‌లో భారీ ట్రాఫిక్ జామ్**

**పంతంగి టోల్ ప్లాజా వద్ద రద్దీతో ప్రయాణికుల అవస్థలు**

**హైదరాబాద్,విజయవాడ హై వేపై నెమ్మదిగా కదులుతున్న వా హనాలు**



**ప్రజా దీవెన, హైదరాబాద్:** దస రా పండుగ సందడి.. వరుస సెల వుల ఉత్సాహం.. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల తాకిడితో జా తీయ రహదారిపై వాహనాల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పరి ధిలోని హైదరాబాద్ --విజయవా డ జాతీయ రహదారి (NH-65) పై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడిం ది. పంతంగి టోల్ ప్లాజా సమీపం లో వాహనాలు బారులు తీరడం తో ప్రయాణికులు ఇబ్బందులు ఎ దుర్కొంటున్నారు.

**పండుగ వేళ పల్లెబాట.. హైవేపై వాహనాల క్యూ**

దసరా పండుగకు లాంగ్ వీకెండ్ తోడవడంతో నగరంలో నివసి స్తున్న ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర వర్గాల ప్రజలు పెద్ద సంఖ్య లో సొంతూళ్లకు బయల్దేరారు. ఆర్టీసీ బస్సులు, రైళ్లతో పాటు ప్రైవేట్ వాహనాల్లోనూ ప్రయా ణాలు పెరగడంతో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే మార్గంలో రద్దీ నెలకొంది. ము ఖ్యంగా చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజా పరిసరాల్లో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి.



**బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలోనూ రద్దీ**

మరోవైపు హైదరాబాద్‌లోని జేబీ ఎస్, ఎంజీబీఎస్, ఎల్బీనగర్ బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరి సి పోయాయి. లింగంపల్లి, సికింద్రా బాద్, చర్లపల్లి రైల్వే స్టేషన్లలోనూ ప్రయాణికుల రద్దీ కనిపిస్తోంది. పండుగ ప్రయాణికుల అవసరా లను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది. నేటి నుంచి రానున్న రోజుల్లో ప్ర యాణాల రద్దీ మరింత పెరిగే అ వకాశం ఉండటంతో ప్రత్యేక ఏ ర్పాట్లు చేపట్టింది.

**ప్రయాణికులకు తప్పని నిరీక్షణ**

టోల్ ప్లాజా వద్ద వాహనాల సం ఖ్య పెరగడంతో ప్రయాణికులు కొంతసేపు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దసరా సెలవుల నేపథ్యంలో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లేవారు ప్ర యాణానికి అదనపు సమయం కేటాయించాలని సూచిస్తున్నా రు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అప్రమత్తంగా వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రయాణికులు గు ర్తుంచుకోవాలి.

# ప్రమాదంలో మృతి చెందిన పోలీసు కుటుంబానికి ఎస్‌బీఐ అండ

**రూ.కోటి బీమా చెక్ అందజేత**

**పోలీస్ శాలరీ ప్యాకేజ్‌తో కు టుంబానికి ఆర్థిక భరోసా**

**ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ నీళేష్ ద్వివేది**



**ప్రజా దీవెన, మిర్యాలగూడ టౌన్:** విధి నిర్వహణ అనంతరం జరిగిన రో డ్డు ప్రమాదంలో మృతి చెందిన నల్గొండ జిల్లా పోలీసు ఉద్యోగి షే క్ తయ్యుబ్ కుటుంబానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీ ఐ) రూ.కోటి బీమా పరిహారాన్ని అందించింది. శాలరీ ప్యాకేజ్ ఖా తాదారులకు ప్రమాద బీమా ద్వా రా కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఎస్‌బీఐ చీఫ్ జనర ల్ మేనేజర్ నీళేష్ ద్వివేది తెలి పారు.నల్గొండలో 2026 ఫిబ్రవరి 13న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు విధులు ముగించుకుని మోటార్ సైకిల్‌పై వెళ్తున్న షేక్ త య్యుబ్ చందనపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయనకు ఎస్‌బీఐ నకిరేకల్ శాఖలో పోలీస్ శాలరీ ప్యాకేజ్ ఖాతా ఉ ండటంతో, ఆ పథకం కింద అందాల్సిన బీమా పరిహారాన్ని కుటుంబానికి అంద జేశారు. మిర్యాలగూడ పట్టణంలోని వైష్ణ వి గార్డెన్స్‌లో శుక్రవారం ఎస్‌బీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమంలో దివంగత షేక్ తయ్యు బ్ తండ్రి షేక్ యూసుఫ్ అలీకి రూ.కోటి బీమా చెక్కును చీఫ్ జనరల్ మేనేజర్ నీళేష్ ద్వివేది అందజేశారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ సమాజ ర క్షణ కోసం నిరంతరం సేవలందిం చే పోలీసు సిబ్బందికి, వారి కు టుంబాలకు ఆర్థిక భద్రత కల్పిం చడంలో పోలీస్ శాలరీ ప్యాకేజ్ కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నా రు. ప్రమాదవశాత్తు ఉద్యోగి మర ణించిన సమయంలో బీమా పరి హారం కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలుస్తుందని తెలిపా రు. ఇలాంటి ప్రయోజనాలు ఆప ద సమయంలో బాధిత కుటుం బాలకు ఎంతో తోడ్పాటు నంది స్తాయని వివరించారు.ఈ కార్యక్ర మశీలో ఎస్‌బీఐ జనరల్ మేనే జ ర్ సతీష్ కుమార్, డిప్యూటీ జ న రల్ మేనేజర్ ప్రియవ్రత మిశ్రా, రీ జినల్ మేనేజర్ పద్మ బాబు, ఏ జీఎం నితిన్ ఎం., చీఫ్ మేనేజర్ మధు బల్లా తదితరులు పాల్గొ న్నారు.

# రోడ్డు ప్రమాదంలో పుల్లెంల పంచాయతీ కార్యదర్శి దుర్మరణం



**ప్రజా దీవెన, నల్లగొండ క్రైమ్:** ప్రజల సమస్యల పరిష్కారం, గ్రా మాభివృద్ధి ధ్యేయంగా నిరంత రం సేవలందించే ఒక ప్రభుత్వ ఉ ద్యోగి ప్రయాణం అర్థాంతరంగా ముగిసింది. నల్గొండ జిల్లా నిడ మనూరు మండలంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించే శనివారం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్ర మాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చిం ది.పుల్లెంల గ్రామ పంచాయతీ కా ర్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న ఈయన చిన్నారెడ్డిగూడెం వాసి గా గుర్తించారు. స్థానిక మెడికల్ కాలేజీ సమీపంలో జరిగిన ప్రమా దంలో అక్కడికక్కడే ప్రాణాలు కో ల్పోయారు. నిత్యం పల్లెబాట పట్టి ప్రజలకు చేరువగా ఉండే బా ధ్యతాయుతమైన అధికారి ఇలా రోడ్డు ప్ర మాదానికి బలవ్వడంతో స్థా ని కంగా, తోటి ఉద్యోగుల్లో తీవ్ర ది గ్భ్రాంతి వ్యక్త మవుతోంది. ప్ర మాద తీవ్రత కారణంగా సం ఘ టనా స్థలంలో వివరాల సేకరణ సవాలుగా మారింది. మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం చేరవేయడంలో తీవ్రజాప్యం జ రుగుతుండటంతో అధికారులు, స్థానికులు తీవ్ర ఆందోళన చెందు తున్నారు.

**బాధిత కుటుంబానికి అండగా నిలవండి**

ఈ ప్రమాదానికి గురైన పంచా యతీ కార్యదర్శి కుటుంబ సభ్యు లు లేదా బంధువుల జాడ తెలి సినవారు వెంటనే పోలీసులకు గానీ, సంబంధిత అధికారులకు గానీ సమాచారం అందించి సహ కరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తు న్నారు.

# మాధారంలో కోతుల బెదడకు చెక్ పెట్టిన సర్పంచ్

శాలిగౌరారం అక్టోబర్ 17 : శాలిగౌరారం మండలం మాదారం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా కోతుల బెడద తీవ్రంగా ఉందని, గ్రామ పంచాయతీ సమావేశంలో తీర్మానం చేసి కోతులను పట్టించే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తోటకూరి పరశురాములు ప్రారంభించారు. గ్రామంలో కోతులు పంట పొలాలను నష్టపరుస్తూ, పాఠశాల విద్యార్థులపై, వృద్ధులపై దాడులు చేస్తున్నాయని గ్రామస్తులు పంచాయతీ దృష్టికి తీసుకురావడంతో, గ్రామ పెద్దలు, మేధావులు, యువకులు, ప్రముఖుల సమక్షంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రామ ప్రజల సహాయ సహకారంతో, ఎలాంటి ప్రాణహాని జరగకుండా ఒక ఇనుప బోను లో ప్రత్యేక బృందంతో కోతులను పట్టించి, వాటిని అటవీ ప్రాంతంలో వదిలేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పరశురాములు మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరికీ, ఆడబిడ్డలందరికీ తెలంగాణ సంప్రదాయ బతుకమ్మ, దసరా, దుర్గా నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు దరఖాస్తుల ఫారాలపై ప్రత్యేక పర్యవేక్షణ

## నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**ప్రజా దీవెన, నల్లగొండ:** వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా పెండింగ్ ఫరాలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పి. సుదర్శన్ రెడ్డి కి వివరించారు.శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుండి వరంగల్-ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు పై సంబంధిత జిల్లాల కలెక్టర్లు, సర్ పై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు దరఖాస్తుల పరిష్కారంపై ఈఆర్ఓలతో క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ పర్యవేక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ సీఈఓ కు వివరించారు. పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు తో పాటు, సర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతివారం సమావేశాలు నిర్వహించడంతో పాటు, పత్రికల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని తెలిపారు.సర్ ప్రక్రియలో భాగంగా పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ఫారం-6, ఫారం-7, ఫారం-8లకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామని వివరించారు . అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, పట్టభద్రుల ఎన్నికలు జరిగే అన్ని జిల్లాలలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. సర్ ప్రక్రియలో భాగంగా ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను 10 రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తులకు సంబంధించిన పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, ధ్రువీకరణ అనంతరం త్వరగా పరిష్కరించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి , డి టి సందీప్ అధికారులు హాజరయ్యారు.

# రాష్ట్ర ప్రజలందరికీ సద్దుల బతు కమ్మ పండుగ శుభాకాంక్షలు

## రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**ప్రజా దీవెన, హైదరాబాద్:** పూలను దైవంగా భావించి పూజించే ఏకైక సంస్కృతి తెలంగాణ సొంతమని రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి,సంస్కృతి వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగ మన అస్తిత్వానికి,మన తెలంగాణ జీవనశైలికి నిలువుటద్దం లాంటిదని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పండుగలు ఉన్నప్పటికీ,రంగు రంగుల పూలను పేర్చి, గౌరమ్మను కొలిచే ఈ అద్భుతమైన వేడుక మన నేల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. పూలను బతుకమ్మ రూపంలో పూజించడం ద్వారా మన పూర్వీకులు ప్రకృతితో మమేకమైన జీవన విధానాన్ని మనకు అందించారని,ఈ సాంప్రదాయాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లుతూ అంగరంగవైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

# జడ్పీ ఆఫీస్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** జిల్లా ప్రజా పరిషత్ నల్గొండ కార్యాలయంలో తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ సంఘం నల్గొండ శాఖ ఆధ్వర్యం లో జిల్లా శాఖ అధ్యక్షుడు కొప్పు రాంబాబు నేతృత్వంలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభ వంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణా ధికారి (సీఈఓ), అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన ఈ వేడుకలు కార్యాల య ప్రాంగణంలో పండుగ వాతా వరణాన్ని నింపాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉద్యోగులందరూ ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మినిస్టీరియల్ మహిళా ఉద్యోగులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, గౌరమ్మను భక్తిశ్రద్ధలతో అలంకరించారు. సంప్రదాయబద్ధంగా బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ, బతుకమ్మ చుట్టూ ఆడిన ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. పూల సౌందర్యం, మహిళల కోలాటాలు, సంప్రదాయ గీతాలతో జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. మహిళా ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈఓ, అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానానికి, ఆచార వ్యవహారాలకు, ప్రకృతితో మమేకమైన మన సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ పండుగ మన సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందన్నారు. తరతరాలుగా వస్తున్న ఇలాంటి పండుగలను ఘనంగా నిర్వహించడం ద్వారా మన సంప్రదాయాలను భావితరాలకు అందించవచ్చని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల పరస్పర స్నేహభావం, ఐకమత్యం, ఆత్మీయత పెంపొందుతాయని అన్నారు. మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం అభినందనీయమని పేర్కొంటూ, అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ సంఘం నల్గొండ శాఖ అధ్యక్షుడు కొప్పు రాంబాబు మాట్లాడుతూ, ఉద్యోగులలో ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలనే ఉద్దేశంతో బతుకమ్మ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. ఉద్యోగులందరూ కుటుంబ సభ్యుల్లా కలిసిమెలిసి ఇలాంటి పండుగలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి అలివేలు మంగమ్మ, పర్యవేక్షకులు బసవోజు, శ్రీనివాసాచారి, సీనియర్ అసిస్టెంట్లు హరినాథ్, శోభ, జూనియర్ అసిస్టెంట్లు ఎండీ గులాం రబ్బాని, రేఖ, రేణుక, భాగ్యవతి, రజిత, విజయభాస్కర్, స్నేహ తదితరులతో పాటు కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, యాసీన్, అనిల్, అభిరామ్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శి మరణం బాధాకరం



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** చండూరు మండలం, పుల్లెంల పంచాయతీ కార్యదర్శి శ్రీపతి అంజయ్య రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం విధులు ముగించుకుని నల్గొండకు వస్తున్న శ్రీపతి అంజయ్య ఎస్ఎల్ బిసి సమీపంలోని నల్గొండ మెడికల్ కళాశాల వద్ద రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వెళ్లి అంజయ్య పార్థివ దేహాన్ని సందర్శించారు. ప్రమాదానికి గల కారణాలను జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ చక్రవర్తి ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంజయ్య కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ వెంట డిపిఓ, చండూర్ ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

# రామగిరి ముత్యాలమ్మ ఆలయంలో అన్నదానం



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్లగొండ పట్టణంలోని రామగిరి ప్రాంతంలో ఉన్న ముత్యాలమ్మ దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతకు ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అభిషేక కార్యక్రమం అనంతరం సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో అబ్బగోని కవిత, రమేష్ గౌడ్, చిలువేరు చంద్రావతి, ఎలిజాల అంజయ్య, కవితమ్మ, నాగరాజు, చంద్రకళ, భవాని, శివ, పవన్, గౌతమ్, దీపక్, శ్రీకుమార్, పద్మ, అమల, సుజాతతో పాటు భవాని స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# భారత ఆహార సంస్థలో బతుకమ్మ సంబరాలు





**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** ప్రకృతిని, పూలను ఆరాధిస్తూ మహిళలు వైభవంగా జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, మహిళల ఔన్నత్యానికి ప్రతీక అని అటువంటి పండుగ తమ సంస్థ కార్యాలయంలో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవడం సంతోషంగా ఉందని భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో శనివారం నాడు నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన , మినీ భారతదేశం గా పేరు గాంచిన భారత ఆహార సంస్థ లో ఇటువంటి కార్యక్రమాలు సుహృద్భావ వాతా వరణంలో జరగడం ముదావహమన్నారు. నూతనంగా ఏర్పడిన ఈ డివిజనల్ కార్యాలయంలో ఇది మొదటి బతుకమ్మ వేడుకగా ఆయన పేర్కొన్నారు . ఈ సంద ర్భంగా సంస్థ సీనియర్ అధికారి విద్యా సాగర్ మాట్లా డుతూ తెలంగాణ ప్రజల ఐక్యతకు, సామూహిక జీవన విధానానికి నిదర్శనమైన బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి, ఆట పాటలతో సందడి చేశారు. సంస్థ అధికారులు కె. కృష్ణ మూర్తి , ప్రకాశ, సజిత్ , రాము, కాశిరెడ్డి , ఉద్యోగులు హిమబిందు , ఝాన్సీ, దివ్య , సరిత, రమ్య, వైష్ణవి, కిరణ్మయి , స్వాతి, యోగిత, భగవతి, గిరీష్మ, మౌనిక , శిరీష , ఫరీద్, సతీష్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి, జనార్ధన్ , మనోహర్, పాల్గొన్నారు.

# జిల్లా విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ సభ్యుడిగా ఏడుదొ డ్ల వెంకట్ రామ్ రెడ్డి



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యునిగా పెద్ద సూరారం గ్రామానికి చెందిన ఏడుదొడ్ల వెంకట్రాంరెడ్డి నియమి తులయ్యారు.ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఉత్త ర్వులు జారీ చేశారు. ఏడుదొడ్ల వెంకట్రామిరెడ్డి జిల్లా స్థాయి విజి లెన్స్ అండ్ మోడరింగ్ కమిటీ సభ్యుడిగా నియామకం కావడం పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డిలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ తన నియమాకానికి కృషి చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇబ్రహీం, ఆర్టిఏ సభ్యుడు కూసుకుంట్ల రాజారెడ్డి, ఏదుళ్ళ మధుసూదన్ రెడ్డి, జిల్లా విజిలెన్స్ అండ్ మోడరింగ్ కమిటీ సభ్యుడు పాదం అనిల్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి




**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్ :** ఎన్హెచ్ఎం ఉద్యో గుల న్యాయమై న కోరికలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎనో చ్ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరు తూ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెకు శనివారం ఆయన మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఎన్హెచ్ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. ప్రజ లకు విశేష సేవలు అందిస్తున్న వీరికి పని భారం కొండంత, వచ్చేది మాత్రం గోరంత అని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అంగన్వాడీ, ఆశా వర్కర్లకు వేతనాలు పెంచి వారి జీవితాలు నిల బెట్టిందని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు సంవ త్సరాలైనా ఇచ్చిన హామీ నిలబెట్టుకోకుండా తాత్సారం చేస్తోందని ఆరోపిం చారు. అనంతరం టీఎన్ ఓస్ జిల్లా నాయకులు అధ్యక్షులు నాగిళ్ల మురళి, శేఖర్ రెడ్డి, జిల్లా గం థాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రేగట్టే మల్లిఖార్జున రెడ్డి, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లొడంగి గోవర్ధన్, మాజీ సర్పంచ్ కోట్ల జయపాల్ రెడ్డి,కోట్ల అశోక్ రెడ్డితో పాటు పలు సంఘాల నాయకులు సంఘీభావం తెలి పారు. విఏ. రాజు, డాక్టర్ సైదులు, ఉపేందర్, డాక్టర్ రమేష్, అనిల్, సంతోష్, డాక్టర్ ప్రియాంక, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మూడు దశల్లో తెలంగాణ సమగ్ర భూసర్వే ప్రతి భూమికి ప్రత్యేక భూదార్

**మంత్రి పొంగులేటి కీ లక ప్రకటన,**

**గ్రామాల్లో సర్వే పూర్తి**

**అభ్యంతరాల స్వీకరణకు నోటీసు లు**

**నెలాఖరుకు తొలి దశ పూర్తి లక్ష్యం, మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారు**

**త్వరలో పాలేరు నియోజకవ ర్గంలో భూదార్ పట్టాల పంపిణీ**



**ప్రజా దీవెన, హైదరాబాద్:** తెలంగాణలో భూ వివాదాలకు శాశ్వ త పరిష్కారం చూపడం, ప్రతి భూకమతానికి కచ్చితమైన హ ద్దులు నిర్ణయించడం, భూయా జమాన్య హక్కులపై స్పష్టత తీ సుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర భూ రీసర్వేను వేగవంతం చేస్తోంది. ఈ సర్వేను మూడు దశల్లో పూర్తి చేయను న్నట్లు రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇప్పటికే 285 రె వెన్యూ గ్రామాల్లో సర్వే పూర్త యిందని, భూయజమానుల అ భ్యంతరాల స్వీకరణకు నోటీసు లు జారీ చేసినట్లు తెలిపారు.

వచ్చే నెలాఖరులోగా తొలి దశ సర్వేను పూర్తి చేసేందుకు అధి కారులు సన్నాహాలు చేస్తున్నా ర ని మంత్రి పేర్కొన్నారు. సర్వే ప్రక్రి యను మరింత వేగవంతం చేసేం దుకు ఇప్పటికే అందుబాటులో ఉన్న 411 రోవర్లకు అదనంగా మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారయ్యాయని వెల్ల డించారు. ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా భూ సమస్యలు లేని తెలంగాణ నిర్మాణానికి ప్రభుత్వం సమగ్ర రీ సర్వే చేపట్టిందని మంత్రి తెలిపా రు. శనివారం డాక్టర్ బీఆర్ అం బేద్కర్ సచివాలయంలో రెవె న్యూ అధికారులతో నిర్వహించి న సమీక్షలో ఆయన సర్వే పురో గతిని పరిశీలించారు. రాష్ట్రంలో మొత్తం 10,954 రెవె న్యూ గ్రామాలు ఉండగా, తొలి ద శలో హైదరాబాద్ మినహా మిగి లిన 32 జిల్లాల్లో జిల్లాకు 70 గ్రా మాల చొప్పున, మ్యాపులు అం దుబాటులో లేని గ్రామాలను క లుపుకొని మొత్తం 2,720 గ్రామా ల్లో సర్వే నిర్వహిస్తున్నట్లు వివ రించారు. ఇప్పటివరకు 285 గ్రా మాల్లో సర్వే పూర్తయిందని తెలి పారు. భూమి రైతుకు కేవలం ఆ స్తి మాత్రమే కాదని, అది అతని జీవనాధారమని మంత్రి పేర్కొ న్నారు. ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్, భరోసా కల్పించడమే ప్ర భుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

## ఆధునిక సాంకేతికతతో భూము ల కొలతలు

రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇ ప్పటికీ 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ఆధారంగా ఉన్నా యని మంత్రి తెలిపారు. కాలక్ర మేణా భూముల విభజనలు, స ర్వే నంబర్ల ఉపవిభాగాలు, ప ట్టణీకరణ విస్తరణ, పరిపాలనా సరిహద్దుల్లో మార్పుల కారణం గా భూముల అసలు హద్దులపై అనేక సమస్యలు తలెత్తుతున్నా యని వివరించారు. ఈ సమస్య లకు పరిష్కారంగా సంప్రదాయ కొలత పరికరాలకు బదులుగా డీ జీపీఎస్, రోవర్లు, జీఐఎస్, క్యూ జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతి క పరిజ్ఞానాన్ని వినియోగిస్తు న్న ట్లు చెప్పారు. దీనివల్ల భూముల కొలతల్లో కచ్చితత్వం పెరగడం తో పాటు సర్వే వివరాలను డిజి టల్ రూపంలో భద్రపరచవచ్చని పేర్కొన్నారు.

## ప్రతి భూమికి ప్రత్యేక భూదార్ నంబర్

రీసర్వే పూర్తయిన అనంతరం ప్ర తి భూకమతానికి కచ్చితమైన స రిహద్దులు నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబ ర్ కేటాయించనున్నట్లు మంత్రి వె ల్లడించారు. ఆధార్ తరహాలో ప్ర తి భూమికి ప్రత్యేక గుర్తింపునిచ్చే లా భూదార్ కార్డులు జారీ చేయ నున్నట్లు తెలిపారు. డీజీపీఎస్ ద్వారా సేకరించిన సమాచా రా న్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షి ప్తం చేసి, భూ భారతి పోర్టల్‌లో నమోదు చేస్తామని వివరించా రు. తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 2.29 కోట్లకు పెరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూ దార్ నంబర్లు కేటాయించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు.

## పాలేరులో త్వరలో భూదార్ ప ట్టాల పంపిణీ

తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని నేలకొండపల్లి మం డలం కొంగర గ్రామ పరిధిలో 66 5 ఎకరాల్లో వందశాతం రీసర్వే విజయవంతంగా పూర్తయిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ గ్రామంలో త్వ రలో భూదార్ పట్టాల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. సమగ్ర రీసర్వే ద్వారా ప్రతి భూకమతా నికి ప్రత్యేక సర్వే పటాలు సిద్ధమ వుతాయని, భవిష్యత్తులో భూ ముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రే షన్లు, మ్యుటేషన్ల సమయంలో ఎదురయ్యే సమస్యలు తగ్గుతా యని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సర్వేకు ముందు రైతులకు నోటీ సులు తప్పనిసరి

భూ రీసర్వే నిర్వహణలో అధికా రులు తప్పనిసరిగా పాటించాల్సి న విధానాలపై మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సర్వేకు వెళ్లే ముందు సంబంధిత పట్టా దారులకు ముందస్తు నోటీసులు ఇవ్వాలని, సర్వేకు ఒకటి రెండు రోజుల ముందు గ్రామాల్లో చాటిం పు చేయాలని సూచించారు. దీం తో భూయజమానులు అందు బాటులో ఉండి తమ భూముల హద్దులను నిర్ధారించుకునే అవ కాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ భూములకు స్పష్టమైన మార్కింగ్ చేయడంతో పాటు గ్రా మకంఠం హద్దులను నిర్ధారించిన తర్వాతే సర్వే చేపట్టాలని అధికా రులను ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూముల మధ్య ఎలాం టి గందరగోళం తలెత్తకుండా క్షేత్ర స్థాయిలో స్పష్టత తీసుకురా వా లని సూచించారు.

## అభ్యంతరాల పరిష్కారానికి ప్రాధాన్యం

సర్వే పూర్తయిన గ్రామాల్లో భూ యజమానుల నుంచి వచ్చే అ భ్యంతరాలను నిబంధనల ప్రకా రం స్వీకరించి, క్షుణ్ణంగా పరిశీలిం చి పరిష్కరించాలని మంత్రి స్ప ష్టం చేశారు. సర్వే ప్రక్రియలో పా రదర్శకతకు పెద్దపీట వేస్తూ ప్ర జల అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకోవాలని అధికారు ల కు సూచించారు. భూ రీసర్వేను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజల జీవితాలను ప్ర భావితం చేసే కీలక బాధ్యతగా అధికారులు గుర్తించాలని అన్నా రు. నిర్ణీత లక్ష్యాలకు అనుగుణం గా సమన్వయంతో, అంకితభా వంతో పనిచేసి సర్వేను విజయ వంతంగా పూర్తి చేయాలని పిలు పునిచ్చారు. భూముల హద్దులపై స్పష్టత.. యాజమాన్య హక్కు లకు భరోసా.. తరతరాలుగా కొ నసాగుతున్న వివాదాలకు పరి ష్కారం అందించే దిశగా సమగ్ర భూ రీసర్వేను ప్రజలకు ఇబ్బం దులు కలగకుండా పూర్తి చేయా లని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# మంత్రులతో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతినిధి బృందం భేటీ



**ప్రజా దీవెన, హైదరాబాద్:** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని కోరుతూ ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ప్రతినిధి బృందం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ, సమాచార–పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను కలిసింది. ప్రెస్ క్లబ్ హైదరాబాద్‌కు నామమాత్రపు ధరకే స్థలం కేటాయించడం, జర్నలిస్టులకు హెల్త్ కార్డుల జారీ, ఇళ్ల స్థలాల కేటాయింపు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించడం వంటి ప్రధానాంశాలపై ఈ ప్రతినిధి బృందం చర్చించింది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తన వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రెస్ క్లబ్ హైదరాబాద్ భూమి కేటాయింపు ఫైలును ఒకటి రెండు రోజుల్లోనే పరిష్కరిస్తామని ప్రకటించారు. అలాగే జర్నలిస్టుల హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలను చర్చించి పరిష్కరించేందుకు వీలైనంత త్వరగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఈ ప్రతినిధి బృందంలో ప్రెస్ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షులు ఎస్. విజయ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ వారికుప్పల, కోశాధికారి రమేష్ వైట్ల, సీనియర్ జర్నలిస్టులు ఆర్. రవికాంత్ రెడ్డి, నేమాని భాస్కర్ పాల్గొన్నారు.

# మహాధర్నాను జయప్రదం చేయండి



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ అక్టోబర్ 25 26 చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ దగ్గర జరుగు మహాధర్నాను జయ ప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో 25 26 చలో హైదరాబాద్ మహా ధర్నా పోస్టర్ నుఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ రాష్ట్రంలోని సుమారు 2 కోట్ల మంది సంఘటిత, అసంఘటిత కార్మికవర్గం కదం తొక్కాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికవర్గ సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయి. కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మన హక్కులను కాలరాస్తున్నాయి. కేంద్ర బీజేపీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్లను తెచ్చింది. ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తున్నది. కనీస వేతనం పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచకుండా కార్మికుల శ్రమను దోచుకోవడానికి పెట్టుబడిదారీ వర్గానికి స్వేచ్ఛనిచ్చింది. కేంద్ర కనీస వేతనాల సలహా మండలి లో కేంద్ర కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వకుండా ప్రభుత్వ అనుకూల సంఘాలకు అవకాశం కల్పించిందని ఆరోపించారు. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ మీటింగ్ జరగడం లేదు, స్కీం వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించడం లేదు. 12 సం॥ల్లో రూ. 25 లక్షల కోట్లు ప్రజలధనాన్ని పారిశ్రామికవేత్తలకు ధారపోసింది. కార్మిక ఉద్యమాల పట్ల ఉక్కుపాదం మోపుతున్నది. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మిక హక్కులు, సమస్యల పరిష్కరించడంలో బీజేపీ అడుగుజాడల్లో నడుస్తున్నది. 4 లేబర్ కోడ్లను వ్యతిరేకించకుండా వాటిని రూల్స్ రూపొందించి అమలు చేయాలని ఉవ్విళ్లూరుతున్నది. రాష్ట్రంలో షాప్స్ ఒ ఎస్టాబ్లిష్మెంట్స్ యాక్ట్ పరిధిలోని సంస్థల్లో 10 గంటల పని దినం జీఓ ఇచ్చింది. కార్మిక సంఘాలతో మాట్లాడడం లేదు. 2023లో ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఎన్నో వాగ్దానాలు చేసింది. ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్‌సి, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్, స్కీం వర్కర్స్, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఐకెపి, ఫీల్డ్ అసిస్టెంట్, బీడీ, ట్రాన్స్పోర్ట్, భవన నిర్మాణం, హమాలి, ఆర్టీసీ, సింగరేణి, విద్యుత్ వంటి అన్ని రంగాల వారికి జీతభత్యాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పింది. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటింది. మున్సిపల్ కార్మికుల పర్మినెంట్ గురించి పట్టించుకోవడం లేదు. అవసరానికి అనుగుణంగా పోస్టులను పెంచి భర్తీ చేయడం లేదు. గ్రామ పంచాయతీ కార్మికులకు నామమాత్రంగా రూ. 9,500/–లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు మరియు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయడం లేదు. గత పిఆర్‌సిలో పెరిగిన వేతనాలు వీరికి వర్తింపజేయడం లేదు. యూనివర్సిటీ ఉద్యోగులతో పని చేయించుకొని వీరికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదు. ఒక్క సమస్య కూడా పరిష్కారం చేయకుండా మోసం చేసింది. కార్పొరేట్లు, పారిశ్రామికవేత్తల సేవలో మునిగి తేలుతున్నది. పైగా ఆందోళనలు–పోరాటాల పట్ల నిర్బంధం ప్రయోగిస్తున్నది. ప్రజాస్వామ్యం 7వ గ్యారెంటీ అని చెప్పి ధర్నాచౌక్ లో నిరసనలు తెలపడానికి నిరాకరిస్తూ అక్రమ అరెస్టులు, నిర్బంధాలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేంద్ర బీజేపీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2026 అక్టోబర్ 25, 26 తేదీలలో "మల్టిపుల్ డేస్ మహాధర్నా"ను ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్నామని తెలిపారు. మొదటి రోజు (అక్టోబర్ 25)న రాష్ట్రంలోని ప్రైవేట్ పరిశ్రమల కార్మికులు, ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి. రెండవ రోజు (అక్టోబర్ 26)న ప్రభుత్వరంగ సంస్థల్లోని ఉద్యోగులు, స్కీం వర్కర్స్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్, బీడీ, భవన నిర్మాణం, ట్రాన్స్పోర్ట్, హమాలి తదితర అసంఘటిత కార్మికులందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని. కనీస వేతనం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సవరించి రూ. 42,000/–లకు పెంచాలి. జీఓ నెం.6 వర్తించే అన్ని సంస్థలలో పెరిగిన వేతనాలను అమలు చేయాలని ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించాలని, ప్రైవేటీకరణ ఆపాలని జరుగుతున్న మహాధర్నా లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కో రారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు రాష్ట్ర సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా ఉపా ధ్యక్షులు లకపాక రాజు ,దం డంపల్లి సత్తయ్య జిల్లా సహాయ కార్యదర్శి అవుట రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ పోలే సత్యనారాయణ ,సలివోజు సైదాచారి, చింతకాయల సంతోష్ గంజి రాజేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# మహిళల సాంస్కృతిక వైభవానికి ప్రతీక బతుకమ్మ

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్





**ప్రజా దీవెన, నల్లగొండ క్రైమ్:** నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాల యంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆయన సతీమణి పూజా పవార్, పోలీస్ కుటుంబ సభ్యులు, మహిళా పోలీస్ సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయబద్ధంగా ఆడిపాడుతూ పండుగ సందడిని నింపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలు ఉట్టిపడేలా పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ, మహిళల ఐక్యతను చాటిచెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని తెలిపారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. బతుకమ్మ పండుగ మహిళల మధ్య ఐక్యతను, ఆత్మీయతను, సోదరభావాన్ని పెంపొందిస్తుందని, కుటుంబ సభ్యులందరినీ ఒకచోట చేర్చి ఆనందాన్ని పంచుతుందని పేర్కొన్నారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, ప్రకృతిని పూజించడం మన తెలంగాణ సంప్రదాయంలోని విశిష్టత అని వివరించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ఆచారాలను కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పోలీసు శాఖలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తూ, అనేక సందర్భాల్లో పండుగలు, కుటుంబ వేడుకలకు దూరంగా ఉండాల్సి వస్తుందని తెలిపారు. పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యుల త్యాగాలు, సహకారం ఎంతో విలువైనవని, వారి మద్దతుతోనే పోలీసులు మరింత అంకితభావంతో విధులు నిర్వహించగ లుగుతున్నారని అన్నారు. పోలీసు కుటుంబ సభ్యులందరూ ఇలాంటి వేడుకల్లో కలిసిమెలిసి పాల్గొనడం ద్వారా పరస్పర ఆత్మీయత, ఐక్యత మరింత బలపడతాయని పేర్కొన్నారు. పండుగలు మన జీవితాల్లో సంతోషాన్ని నింపడమే కాకుండా, మన సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ పండుగ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ఈ బతుకమ్మ సంబరాలల్లో అడిషనల్ ఎస్పి రమేష్, ఎస్బి డిఎస్పీ మల్లా రెడ్డి, ఉమేన్ పోలీస్ స్టేషన్ సీఐ మంజుల,మహిళా ఎస్.ఐలు శ్రావణి, అఫ్రీన్, మమత,సీఐ నాగరాజు, ఆర్. ఐ లు సంతోష్, సూరపు నాయుడు, కళ్యాణ్ రాజ్,మహిళా సిబ్బంది,పోలీసు కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలను నింపగా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పాయి. సంప్రదాయబద్ధమైన పాటలు, ఆటలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి.

# ఆఖరి మ్యాచ్ వరుణిడిదే

## ట్రోఫీ ఇద్దరిదీ
## భారత్ 118/5
## విండీస్‌తో ఐదో టీ20 రద్దు
## 2-2తో సిరీస్ సమం

బెంగళూరు: భారత్-వెస్టిండీస్ జట్ల మధ్య ఐదు టీ20ల సమరంలో విజేతను తేల్చాల్సిన కీలక మ్యాచ్‌కు వరుణుడు అడ్డుతగిలాడు. దీంతో అభిమానులు ఆతృతగా ఎదురుచూసిన ఐదో టీ20 పూర్తి సంతృప్తిని ఇవ్వలేకపోయింది. శనివారం మ్యాచ్ నిర్ణీత సమయానికి భారీ వర్షం కురిసింది. ఈ కారణంగా 9 ఓవర్ల చొప్పున కుదించి రాత్రి 9.15 గంటలకు మ్యాచ్ ఆరంభించారు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 7.4 ఓవర్ల సమయంలో 118/5 స్కోరు వద్ద ఉండగా మరోసారి వర్షం అడ్డుపడింది. ఆ తర్వాత ఎంతకీ తగ్గకపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో ఇప్పటికే చెరో రెండు విజయాలతో 2-2తో సమంగా ఉన్న భారత్-విండీస్ జట్లు సంయుక్త విజేతలుగా నిలిచాయి. భారత్ ఆటలో ఇషాన్ కిషన్ (10 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 30), నమన్ ధిర్ (6 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 24 నాటౌట్), శ్రేయాస్ (14 బంతుల్లో 2 ఫోర్లతో 22) చెలరేగారు. కీమో పాల్, స్ప్రింగర్‌కు చెరో రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా విండీస్ సారథి హోప్ నిలిచాడు.






### ఇషాన్ జోరు:

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఇన్నింగ్స్ ధనాధన్ ఆటతీరుతో సాగింది. 9 ఓవర్లే కావడంతో బ్యాటర్లు వీలైనంత వేగంగా పరుగులు సాధించడంపై దృష్టి పెట్టారు. అభిషేక్ (6) త్వరగానే అవుటైనా.. ఇషాన్ వచ్చీ రాగానే మోత మొదలెట్టాడు. రెండో ఓవర్‌లో 6,4,6,4తో 24 పరుగులు అందించాడు. ఆ వెంటనే ఇషాన్ అవుటయ్యాక శాంసన్ (16) 4,6తో జట్టు స్కోరు 17 బంతుల్లోనే 50కి చేరింది. అనంతరం శ్రేయాస్ వేగంగా ఆడే క్రమంలో అవుట్ కాగా.. నమన్ చివర్లో బ్యాట్ ఝుళిపించాడు. పాల్ ఓవర్‌లో 6,4,6తో 20 రన్స్ రాబట్టాడు. ఇక తిలక్ (7) అవుటైన వెంటనే వర్షం రావడంతో మరో 8 బంతులుండగానే ఇరు జట్ల ఆటగాళ్లు పెవిలియన్‌కు చేరారు.

### స్కోరుబోర్డు

భారత్: శాంసన్ (బి) స్ప్రింగర్ 16, అభిషేక్ (సి) జోసెఫ్ (బి) పాల్ 6, ఇషాన్ (సి) పోవెల్ (బి) జోసెఫ్ 30, శ్రేయాస్ (సి) జోసెఫ్ (బి) పాల్ 22, తిలక్ (బి) స్ప్రింగర్ 7, నమన్ (నాటౌట్) 24; ఎక్స్‌ట్రాలు: 13; మొత్తం: 7.4 ఓవర్లలో 118/5. వికెట్ల పతనం: 1-13, 2-45, 3-66, 4-88, 5-118. బౌలింగ్: పాల్ 2-0-34-2, షెఫర్డ్ 1-0-24-0, జోసెఫ్ 1-0-18-1, మోటీ 2-0-25-0, స్ప్రింగర్ 1.4

# ముంబై చీఫ్ కోచ్‌గా వైదొలిగిన జయవర్దనె




ఐపీఎల్‌లో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ జట్టు హెడ్ కోచ్ మహేల జయవర్ధనేతో తన అనుబంధాన్ని ముగించుకుంది. ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నాయి. 2026 సీజన్‌లో జట్టు ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో వచ్చే సీజన్‌కు కొత్త కోచ్‌ను నియమించేందుకు ఫ్రాంచైజీ సిద్ధమవుతోంది. 2026 ఐపీఎల్ సీజన్ ముంబై ఇండియన్స్‌కు నిరాశనే మిగిల్చింది. ఆ సీజన్‌లో జట్టు కేవలం నాలుగు విజయాలకే పరిమితమైంది. ఆటగాళ్ల గాయాలు, అందుబాటులో లేకపోవడం, డ్రెస్సింగ్ రూమ్‌లో విభేదాలు ఉన్నాయన్న వార్తలు జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపినట్లు కథనాలు వెలువడ్డాయి. కొత్త హెడ్ కోచ్ ఎంపిక కోసం ఫ్రాంచైజీ ఇప్పటికే పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. వచ్చే వారంలో అభ్యర్థులతో ఇంటర్వ్యూలు నిర్వహించే అవకాశం ఉంది. జయవర్ధనే ముంబై ఇండియన్స్‌లో మరో బాధ్యతలో కొనసాగే అవకాశం లేదని తెలుస్తోంది. ముంబైతో జయవర్ధనే ప్రయాణం 2017లో ప్రారంభమైంది. ఆయన కోచింగ్‌లో జట్టు 2017, 2019, 2020 సీజన్లలో ఐపీఎల్ టైటిళ్లు సాధించింది. ముఖ్యంగా 2019, 2020లో వరుసగా ఛాంపియన్‌గా నిలిచింది. దీంతో ఫ్రాంచైజీ చరిత్రలో అత్యంత విజయవంతమైన కోచ్‌లలో ఒకరిగా జయవర్ధనే గుర్తింపు పొందాడు. 2022 నుంచి 2024 వరకు ముంబై ఇండియన్స్ గ్లోబల్ హెడ్ ఆఫ్ పెర్ఫార్మెన్స్‌గా వ్యవహరించిన అతడు.. కోచింగ్, ఆటగాళ్ల ఎంపిక, వ్యూహరచన వంటి బాధ్యతలను పర్యవేక్షించాడు. 2024లో తిరిగి హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. 2025లో ముంబై ప్లేఆఫ్స్‌కు చేరినా, 2026లో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. ముంబైతో తన అనుబంధం పదేళ్లకు పైగా కొనసాగిందని జయవర్ధనే పేర్కొన్నాడు. ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది, అభిమానులతో కలిసి ఎన్నో మధుర జ్ఞాపకాలు సృష్టించుకున్నామని తెలిపాడు. తనపై నమ్మకం ఉంచిన నీతా అంబానీ, ఆకాశ్ అంబానీలకు కృతజ్ఞతలు చెప్పాడు. ముంబై ఇండియన్స్‌కు ఆయన అందించిన సేవలను నీతా అంబానీ కూడా ప్రశంసించారు. జయవర్ధనే ఎప్పటికీ తమ 'వన్ ఫ్యామిలీ'లో భాగమేనని పేర్కొన్నారు. కొత్త కోచ్ ఎంపిక దిశగా అడుగులు వేస్తున్న ముంబై ఇండియన్స్.. వచ్చే ఐపీఎల్ సీజన్‌లో మళ్లీ టైటిల్ పోటీలో నిలవడమే లక్ష్యంగా ముందుకు సాగనుంది.

## జింబాబ్వేతో భారత మహిళల
# రెండో టీ20 నేడు

**రాత్రి 7 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..**




రాయ్‌పూర్: జింబాబ్వే మహిళల జట్టుతో జరిగిన తొలి టీ20లో భారత్‌కు గెలుపు సులువుగా దక్కలేదు. టాపార్డర్ విఫలం కావడంతో 19 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన విషయం తెలిసిందే. పర్యాటక జట్టుకు చెందిన అనామక బౌలర్లు భారత స్టార్ బ్యాటర్లను అద్భుతంగా కట్టడి చేయగలిగారు. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగే రెండో టీ20లో స్మృతి మంధాన బృందం స్థాయికి తగ్గ ఆటతీరును కనబర్చాల్సిన అవసరం ఉంది. ఊహించని విధంగా తొలి మ్యాచ్‌లో టాపార్డర్ విఫలమవడం ఆందోళనపరిచింది. 3.1 ఓవర్లలోనే మంధాన, అనుష్క, హర్మన్‌ప్రీత్, షఫాలీ పెవిలియన్ చేరారు. స్పిన్నర్ గ్వాంజుర, మవుంగ బంతులకు నిర్లక్ష్యపు షాట్లతో వికెట్లను చేజార్చుకున్నారు. మిడిలార్డర్‌లో దీప్తి శర్మ, నిక్కీ ప్రసాద్ ఆదుకోకపోయుంటే అవమానకర ఓటమి ఎదురయ్యేదేమో! అందుకే నేటి మ్యాచ్‌లో ఎలాంటి అవకాశం ఇవ్వకుండా బ్యాటర్లు చెలరేగాలనుకుంటున్నారు.

# హైదరాబాద్ x ఆంధ్ర

**ఛత్తీస్‌గఢ్‌తో పంజాబ్ ఢీ.. ప్రత్యేక ఆకర్షణగా గిల్**



మూలపాడు: తెలుగు జట్లు ఆంధ్ర, హైదరాబాద్ రంజీ ట్రోఫీలో ముఖాముఖి పోరుకు సిద్ధమయ్యాయి. గ్రూప్-బిలో భాగంగా ఆదివారం నుంచి ఇక్కడ జరిగే పోరులో ఆతిథ్య ఆంధ్రతో హైదరాబాద్ అమీతుమీ తేల్చుకోనుంది. తొలి పోరులో త్రిపురపై ఇన్నింగ్స్ విజయం సాధించిన హైదరాబాద్ అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకోవాలనుకొంటోంది. స్పిన్నర్ తన య్ త్యాగరాజన్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. మరోవైపు బలమైన కర్ణాటకతో డ్రా చేసుకొని.. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో 3 పాయింట్లు దక్కించుకొన్న ఆంధ్ర కూడా ఫుల్ జోష్‌లో ఉంది. ఇక, టీమిండియా టెస్టు, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రంజీ ట్రోఫీ బరిలో దిగనున్నాడు. గ్రూప్-బిలోనే ఆదివారం నుంచి చండీగఢ్ వేదికగా ఛత్తీస్‌గఢ్‌తో జరిగే మ్యాచ్‌లో పంజాబ్ తరఫున గిల్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాడు. గిల్‌కు న్యూజిలాండ్ పర్యటనకు ముందు రెడ్‌బాల్ ప్రాక్టీస్‌గా ఈ మ్యాచ్ ఉపయోపడనుంది. ఇతర మ్యాచుల్లో సౌరాష్ట్రతో కర్ణాటక, హిమాచల్‌తో ముంబై, గుజరాత్‌తో ఢిల్లీ ఆడతాయి.

# నేటినుంచి పారా ఆసియా క్రీడలు

**168 మందితో బరిలో భారత్**

నగోయ: ఆసియా క్రీడలు ముగిశాయి.. ఇప్పుడు పారా ఆసియా క్రీడలు వచ్చేశాయి. గత ఆసియాడ్ అద్భుత ప్రదర్శన ఇచ్చిన ఆత్మవిశ్వాసంతో భారత జట్టు నగోయా పారా ఆసియాడ్‌కు సిద్ధమైంది. ఆదివారం మొదలయ్యే ఈ ఆసియాడ్‌లో 168 మందితో కూడిన భారత పారా అథ్లెట్ల బృందం అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. హాంగ్జౌ (2023) పారా ఆసియా క్రీడల్లో మనోళ్లు రికార్డు స్థాయిలో 111 పతకాలు సొంతం చేసుకున్నారు. 29 స్వర్ణాలు, 31 రజతాలు, 51 కాంస్యాలతో పతకాల పట్టికలో ఐదో స్థానంతో భళా అనిపించారు. ఈసారి నగోయలో 11 క్రీడాంశాల్లో భారత్ పోటీపడుతోంది. క్రీడలు అధికారికంగా ఆదివారం మొదలు కానున్నా.. బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, అంధుల ఫుట్‌బాల్ పోటీలలో భారత్ శనివారంనాడే బరిలోకి దిగింది. పారాలింపిక్ చాంపియన్, జావెలిన్ త్రోయర్ సుమిత్ అంటిల్ పసిడి పతక రేసులో ముందు వరుసలో నిలిచాడు. హైజంపర్ నిషద్ కుమార్, మహిళల 100, 200 మీటర్ల రేసులో తలపడుతున్న ప్రీతీ పాల్, క్లబ్ త్రోయర్ ధరమ్‌వీర్‌సింగ్‌లను కూడా స్వర్ణ పతక ఫేవరెట్లుగా అంచనా వేస్తున్నారు. ఆర్చరీ, బ్యాడ్మింటన్‌లో మనకు అత్యధిక పతకాలు లభించే చాన్సుంది. చేతులు లేకున్నా కాళ్లతోనే బాణాలు సంధించే శీతల్‌దేవి, పాయల్ నాగ్, పారాలింపిక్ చాంపియన్ హర్విందర్ సింగ్, టోమన్ కుమార్ ఆర్చరీలో స్వర్ణాలపై గురిపెట్టారు. ఇక గత ఆసియాడ్ బ్యాడ్మింటన్‌లో భారత్ 4 స్వర్ణ, 4 రజత, 13 కాంస్య పతకాలను మన షట్లర్లు గెలిచారు. గత ప్రదర్శనను పునరావృతం చేయాలన్న పట్టుదలతో షట్లర్లు ఉన్నారు. పారాలింపిక్ విజేత అవనీ లేఖార షూటింగ్ జట్టుకు నేతృత్వం వహిస్తోంది. భవీనా పటేల్ టీటీ పతక రేసులో బలంగా నిలిచింది. ఇక..షట్లర్ ప్రమోద్ భగత్, స్ప్రింటర్ సిమ్రన్ శర్మ ప్రారంభోత్సవంలో భారత పతాకధారులుగా వ్యవహరిస్తారు.

### బ్యాడ్మింటన్‌లో పతకం ఖరారు

పారా ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలి పతకం ఖాయమైంది. బ్యాడ్మింటన్ మహిళల డబుల్స్ ఎస్ఎల్3-ఎస్‌యూ5 విభాగంలో మానసి జోషి/తులసీమతి జోడీ సెమీఫైనల్లో అడుగుపెట్టింది. తద్వారా ఈ జోడీకి కనీసం కాంస్య పతకం లభించనుంది. ఇక, సెమీస్‌లో ఓడినా మానసి జోడీకి పతకం దక్కనుంది.



## మౌని రాయ్ కొత్త లుక్ చూసాక గుండె గల్లంతే!

అందాల నటి మౌనీ రాయ్ నిరంతరం తన ఇన్ స్టా పోస్టులతో యువహృదయాలను కొల్లగొడుతున్న సంగతి తెలిసిందే. తన తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌తో సోషల్ మీడియాలో మరోసారి హల్‌చల్ చేశారు.-ూా స్టోరియన్..బిసో.. బిసోవ్ ఎక్స్ అనే క్యాప్షన్‌తో మౌని షేర్ చేసిన ఫోటో క్షణాల్లోనే వైరల్‌గా మారింది. ఆకర్షణీయమైన లుక్‌తో ఉన్న ఈ ఫోటోను చూసి అభిమానులు, నెటిజన్లు లైకులు, గుండె గుర్తు ఎమోజీలతో కామెంట్ సెక్షన్‌ను ముంచెత్తారు. ఈ పోస్ట్‌కు ఆమె తోటి సెలబ్రిటీల నుంచి కూడా విశేష స్పందన లభించింది. ప్రముఖ నటులు అర్జున్ బిజ్లానీ, అనుషా దండేకర్, అషీమా వర్ధన్, ప్రముఖ స్టైలిస్ట్ అనుసోరు వంటి పరిశ్రమ స్నేహితులు ఫైర్, హార్ట్ ఎమోజీలను పోస్ట్ చేస్తూ ఆమె స్టైలింగ్- అందాన్ని ప్రశంసించారు. తోటి నటీనటులు, టెలివిజన్ ప్రముఖులు చూపిన ఈ ఆప్యాయత సోషల్ మీడియాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మౌనీ రాయ్ అభిమానులు, ఫ్యాన్ పేజీలు ఆమెను ఎంతగానో అభినందిస్తూ కామెంట్లు చేశారు. చాలామంది -రాకుమారి (షెహజాదీ)-, -డిస్నీ ప్రిన్సెస్-.. -దివా- అని అభివర్ణించారు. మౌని కేశాలంకరణ, దుస్తుల ఎంపికను మెచ్చుకుంటూ నెటిజన్లు ఆమెను ఫ్యాషన్ ఐకాన్‌గా అభివర్ణించారు.



## దసరా ధమాకాలో టబు సోలోగానా? జంటగానా?

కింగ్ అక్కినేని నాగార్జున కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మైలురాయి చిత్రం -కింగ్ 100-. ఈ ప్రాజెక్ట్ నుంచి వచ్చే? ప్రతి చిన్న అప్‌డేట్ కోసం అక్కినేని అభిమానులు.. సినీ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో బాలీవుడ్ అండ్ సౌత్ స్టార్ నటి టబు కీలక పాత్రలో నటిస్తుండటంతో అంచనాలు రెట్టింపయ్యాయి. దసరా పండగ కానుకగా ఈ చిత్రం నుంచి టబుకు సంబంధించిన స్పెషల్ గ్లింప్స్ .. పోస్టర్ విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారనే వార్త ఫిలింనగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. దసరా పండగ అంటేనే సినీ ప్రియులకు అప్‌డేట్ల పండుగ. అందులోనూ నాగార్జున 100వ సినిమా నుంచి రాబోయే స్పెషల్ అప్‌డేట్ అభిమానులకు అసలైన పండగ విందుగా మారనుంది. అయితే దసరా సందర్భంగా మేకర్స్ విడుదల చేయబోయే పోస్టర్ .. గ్లింప్స్‌లో టబు సోలోగా దర్శనమిస్తారా? లేదా నాగార్జునతో కలిసిన జంట పోస్టర్‌ను వదులుతారా? అన్నది ఆసక్తికర చర్చ. ఈ ఒక్క ప్రచార చిత్రంతో సినిమాపై ఉన్న హైప్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. తెలుగు తెరపై నాగార్జున - టబు కాంబినేషన్ అంటే ప్రత్యేకమైన మేజిక్. -నిన్నే పెళ్లాడుతా-, -ఆవిడా మా ఆవిడే- వంటి ఆల్ టైమ్ క్లాసిక్స్ తో ఇద్దరి కెమిస్ట్రీ ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. దశాబ్దాల తర్వాత మళ్లీ ఇద్దరు ఒకే సినిమాలో కలిసి నటిస్తుండటంతో ఆ కాంబినేషన్ రీయూనియన్‌పై భారీగా క్రేజ్ నెలకొంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఇద్దరు కలిసి ఉన్న పోస్టర్‌ను విడుదల చేస్తే సోషల్ మీడియాలో రికార్డు స్థాయి రెస్పాన్స్ రావడం ఖాయ.



## ఎం.ఎస్. సుబ్బులక్ష్మి సహా ఆ మూడు బయోపిక్‌లు మిస్సయ్యాను

సినీ పరిశ్రమలో కొన్ని ప్రతిష్టాత్మక పాత్రలు నటులకు డ్రీమ్ ప్రాజెక్ట్‌లుగా మిగిలిపోతుంటాయి. భారతరత్న, కర్ణాటక సంగీత సామ్రాజ్ఞి ఎం.ఎస్. సుబ్బులక్ష్మి బయోపిక్ విషయంలో ప్రముఖ నటి విద్యాబాలన్‌కు కూడా అలాంటి అనుభవమే ఎదురైంది. దశాబ్ద కాలం క్రితం దర్శకుడు రాజీవ్ మీనన్ కాంబినేషన్‌లో ఈ సినిమా రూపుదిద్దుకోవాల్సి ఉన్నా.. అప్పట్లో కోర్టు స్టే ఆర్డర్ కారణంగా ఆగిపోయింది. చిన్నతనం నుంచే సుబ్బులక్ష్మి -సుప్రభాతం- వింటూ పెరిగిన విద్యాబాలన్‌కు ఈ డ్రీమ్ రోల్ చేజారడం ఎంతో ఆవేదనను మిగిల్చింది. తన ఆరాధ్య గాయనిపై ఉన్న గౌరవాన్ని చాటుకునేందుకు విద్యాబాలన్ వినూత్న మార్గాన్ని ఎంచుకున్నారు. కాస్ట్యూమ్ డిజైనర్ అను పార్థసారథి సూచనతో 2024 సెప్టెంబర్ 16న ఎం.ఎస్. సుబ్బులక్ష్మి 108వ జయంతి సందర్భంగా ప్రత్యేక ఫోటోషూట్ చేశారు. సుబ్బులక్ష్మి గెటప్‌లో విద్యాబాలన్ చేసిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో విశేషంగా వైరల్ అయింది. ఈ ఫోటోషూట్ చూసిన తర్వాత ఆమెను వెతుక్కుంటూ ఏకంగా ఏడు బయోపిక్ ఆఫర్లు రావడం గమనార్హం. అయితే చట్టపరమైన అనుమతులు పక్కాగా ఉంటేనే నటిస్తానని బాలన్ వారికి స్పష్టం చేశారు.

కేవలం ఎం.ఎస్. సుబ్బులక్ష్మి పాత్ర మాత్రమే కాకుండా.. బాలీవుడ్ ఐకానిక్ నటి మీనా కుమారి.. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ బయోపిక్‌లలో నటించే అవకాశాలు కూడా పలు కారణాల వల్ల చేజారిపోయాయని విద్యాబాలన్ ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇలా మూడు ప్రతిష్టాత్మక బయోపిక్‌లు మిస్ కావడంపై ఆమె అభిమానులు కూడా నిరాశ వ్యక్తంచేశారు. ప్రస్తుతం విద్యాబాలన్ హిందీ ప్రాజెక్ట్‌లతో పాటు సూపర్‌స్టార్ రజినీకాంత్ -జైలర్ 2- చిత్రంతో దక్షిణాది ప్రేక్షకులను పలకరించారు. జైలర్ లో బాలన్ పాత్రకు అద్భుత స్పందన వచ్చింది.

## అనిరుధ్‌తో కావ్య పెళ్లిభాజా వేళ 24,600 కోట్ల వ్యాపార సామ్రాజ్యంపై చర్చ!



భారతీయ మీడియా దిగ్గజాలలో ఒకరైన సన్ టీవీ నెట్‌వర్క్ అధినేత కళానిధి మారన్ ఒక్కగానొక్క కూతురు, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ ఫ్రాంచైజీ సీఈఓ అయిన కావ్య మారన్ పేరు ప్రస్తుతం సోషల్ మీడియాలోనూ, సినీ వర్గాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రముఖ మ్యూజిక్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్‌తో ఈ యువ ఎంటర్ ప్రెన్యూర్ వివాహం జరగనుందనే వార్తలు ఇంటర్నెట్‌లో తెగ హల్‌చల్ చేస్తున్నాయి. వీరిద్దరూ గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నారని.. త్వరలోనే ఒకే కుటుంబంగా మారబోతున్నారని మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ వివాహానికి సంబంధించి నవంబర్ నెలలో వేడుకలు జరగనుండగా ఆహ్వాన పత్రికలను అందిస్తున్న ఫోటోలు వైరల్ అవుతున్నాయి. తాజా కథనాల ప్రకారం నవంబర్ 11న గ్రీస్‌లో వీరి వివాహం అత్యంత అట్టహాసంగా జరగనుండగా.. నవంబర్ 21న చెన్నైలో ప్రముఖుల సమక్షంలో ఘనంగా రిసెప్షన్ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలను ఇటీవల కావ్య మారన్ తల్లిదండ్రులు కళానిధి మారన్ - కావేరి మారన్‌లను కలిసిన ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం ఈ వివాహ వార్తలకు మరింత బలాన్ని చేకూర్చింది. అయితే దీనిపై ఇటు కావ్య మారన్ గానీ, అటు అనిరుధ్ రవిచందర్ గానీ ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. కావ్య మారన్ కుటుంబ నేపథ్యం విషయానికి వస్తే.. హురూన్ రిచ్ లీస్ట్ 2026 ప్రకారం కళానిధి మారన్ నికర ఆస్తుల విలువ సుమారు రూ. 24,600 కోట్లుగా ఉంది. భారతదేశంలోని అత్యంత సంపన్నులైన మీడియా ఎంటర్‌ప్రెన్యూర్లలో ఆయన ఒకరుగా నిలిచారు. వీరి ప్రధాన వ్యాపార సామ్రాజ్యం సన్ టీవీ నెట్‌వర్క్ కాగా.. దీనితో పాటు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో అత్యంత ప్రజాదరణ పొందిన -సన్‌రైజర్స్ హైదరాబాద్- ఫ్రాంచైజీని కూడా వీరు నిర్వహిస్తున్నారు. దీని మార్కెట్ విలువ దాదాపు రూ. 17,500 కోట్ల నుంచి రూ. 18,400 కోట్ల వరకు ఉంటుందని అంచనా.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA